

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
మంగళవారం | నవంబర్ 14, 2023 | www.navatelangana.com

ఈఎస్ఐలో స్కామ్‌ను అడ్డుకోండి

- టెలి మెడిసిన్ పేరుతో బోగస్ కంపెనీలకు కోట్ల రూపాయల చెల్లింపులు ఆపాలి
- ఉన్నతాధికారులు చేస్తున్న దందాపై విచారణ చేపట్టాలి
- సీపీఐ(ఎం) నగర కార్యదర్శి ఎం శ్రీనివాస్

వివరాలు మెయిన్‌లో..

మాజీ కార్పొరేటర్ శీలం ప్రభాకర్ కన్నుమూత

- రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి
- శీలం ప్రభాకర్ మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు : కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోట నీలిమ

4లో..

రెబెల్స్ లేనట్టే..!





- మేడ్చల్ జిల్లాలో బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు తప్పిన బెడద
- బీజేపీ నుంచి ఒక్క రెబల్ నామినేషన్ దాఖలు
- టికెట్ దక్కకపోవడంతో పార్టీ మారిన పలువురు
- బరిలో నిలిచేందుకు సాహసించని మరికొందరు

నవతెలంగాణ-సిటీబ్యూరో

అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల దాఖలు గడువు ముగియగా, ప్రధాన పార్టీల అభ్యర్థులకు చాలా వరకు రెబల్స్ బెడద తప్పింది. చెప్పుకోదగిన స్థాయిలో సొంత పార్టీ నేతలు బరిలోకి దిగకపోవడంతో అభ్యర్థులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా, టికెట్ దక్కని ఆశావహులు ఆవేదనకు గురైనా అధినాయకత్వాలు బుజ్జగించడంతో పరిస్థితి సద్దుమణిగింది. మరికొందరు అసంతృప్తి నేతలు పార్టీ మారినా అభ్యర్థుల ప్రకటన పూర్తికావడంతో పోటీ చేసే పరిస్థితి లేదు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసేందుకు చాలామంది సాహసించ లేదు. అయితే మేడ్చల్ నియోజకవర్గం టికెట్ ఆశించి భంగపడ్డ బీజేపీ రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి మాత్రం రెబల్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.

కలిసొచ్చిన ముందస్తు ప్రకటన

బీఆర్ఎస్ అభ్యర్థులను రెండున్నర నెలల ముందుగానే ప్రకటించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఉప్పల్ సిట్టింగ్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి మినహా మిగిలిన చోట్ల సిట్టింగ్‌లకే టికెట్లు కేటాయించారు. మల్కాజిగిరి సిట్టింగ్ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు టికెట్ కేటాయించినా అనివార్య కారణాల వల్ల ఆయన పార్టీ మారడంతో ఆ స్థానాన్ని మంత్రి మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డితో భర్తీ చేశారు. ఇక టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేసిన ఆశావహులు కొందరు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉప్పల్ సిట్టింగ్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి భగ్గుమన్నప్పటికీ ఆ తర్వాత శాంతించారు. నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ సైతం అసంతృప్తికి లోనయ్యారు. ఇప్పటికీ ప్రచారంలో పాల్గొనడం లేదు. ఇక కేపీ వివేకాందకు కుత్బుల్లాపూర్ టికెట్ కేటాయించడంతో ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు శంభీపూర్ రాజు నిరాశే ఎదురైంది. ఆ తర్వాత మల్కాజిగిరి టికెట్ ఇస్తారంటూ ఊహాగానాలు వచ్చినా మళ్లీ మొండి చెయ్యి ఎదురైంది. కాగా, అభ్యర్థులను ముందుగా ప్రకటించడంతో ఆసంతృప్త నేతలకు నచ్చజెప్పేందుకు అగ్ర నాయకత్వానికి సమయం దొరికినట్టయింది. కొన్నిచోట్ల అభ్యర్థులకు మద్దతు ప్రకటించిస్తుండగా.. మరికొన్ని చోట్ల అలాంటి పరిస్థితుల కనిపించడం లేదు.

కాంగ్రెస్‌లో అందరూ కొత్త అభ్యర్థులే..

కాంగ్రెస్ మాత్రం అభ్యర్థుల ఎంపికపై తీవ్రంగా కసరత్తు చేసింది. సర్వే నివేదికలు, గెలుపు అవకాశాలు గల అభ్యర్థులను వడపోసిన తర్వాతే

మిగతా 8 లో

శాసనసభలో
సమస్యలపై గొంతెత్తేది కమ్యూనిస్టులే

- దశరథ్‌ను గెలిపించి శాసనసభకు పంపండి
- సీపీఐ(ఎం) నగర కార్యదర్శి ఎం శ్రీనివాస్



నవతెలంగాణ - ముషీరాబాద్

శాసనసభలో కమ్యూనిస్టు మాత్రమే ప్రజా సమస్యలు ప్రయోజనాల కోసం గొంతెత్తగలరని సీపీఐ(ఎం) నగర కార్యదర్శి ఎం శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సీపీఐ(ఎం) అభ్యర్థి ఎం. దశరథ్‌ను గెలిపించాలని హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని భగత్ సింగ్ నగర్, లంబాడి తండా, నెహ్రూ నగర్, శ్రీరామ్ నగర్, సంజయ్ నగర్, బస్తీలలో సోమవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని, శాసనసభలో కమ్యూనిస్టులు లేని లోటు గత శాసనసభా కాలంలో స్పష్టంగా కనిపించిందన్నారు. ప్రజాసమస్యలు, ప్రభుత్వ విధానాలు చర్చించవల్సిన శాసనసభా వేదిక మీద ఐదు సంవత్సరాల కాలంలో ప్రజాసవస్యల చర్చ నామమాత్రం అన్నారు. అధికార, ప్రతిపక్ష శాసనసభ్యుల పరస్పరం నిందారోపణలు, తిట్లకూ వేదిక అయ్యిందన్నారు. ప్రభుత్వ విధానాల గురించి బాధ్యతాయుత చర్చలు లేవని చెప్పారు. కమ్యూనిస్టు శాసనసభ్యులు మాత్రమే శాసనసభలో ప్రజల సమస్యలు, ప్రజా ప్రయోజనాల కోసం గొంతెత్తగలరు అని తెలిపారు .ఇతర పార్టీలకు స్వార్థ రాజకీయ, వ్యక్తిగత ప్రయోజనాలే తప్ప ప్రజల ప్రయోజనాలు పట్టవన్నారు. ప్రజా సమస్యల చర్చావేదికగా శాసనసభ పని చేయడమంటే ప్రజాస్వామ్యం వర్థిల్లడమేనన్నారు. ప్రజాస్వామ్యం బతకాలంటే ప్రతిపక్షం కూడా బలంగా ఉండాలని సూచించారు. కానీ కమ్యూనిస్టులు లేని ప్రతిపక్షానికీ, అధికార పక్షానికీ పెద్దగా తేడా లేదని తేలిపోయిందన్నారు. అందుకే కమ్యూనిస్టులు బలపడితేనే ప్రజాస్వామ్యం బలపడుతుందని, శాసనసభలో కమ్యూనిస్టులుంటేనే ప్రతిపక్షం కూడా సమర్థవంతమైన పాత్ర నిర్వహించగలుగుతుందని అన్నారు.ఈ కీలక సమయంలో సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించి రాష్ట్ర శాసనసభకు పంపించాలని పిలుపునిచ్చారు.

సీపీఐ(ఎం) ముషీరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దశరథ్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యలు మరింత తీవ్రమయ్యాయని తెలిపారు. రైతు వ్యతిరేక చట్టాలు బలవం తంగా రుద్దే ప్రయత్నం చేసిందని... కార్మిక చట్టాలు రద్దు చేసిందని తెలిపారు.మోడీ ప్రభుత్వ విధానాల వల్ల ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు. దేశ చరిత్రలో

మిగతా 2 లో

మేడ్చల్ జిల్లాలో 71 నామినేషన్లు తిరస్కరణ

- బరిలో మొత్తం 190 మంది
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో దాఖలైన నామినేషన్ల స్క్రూట్నీ ప్రక్రియ సోమవారం నిర్వహించారు. జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజవకర్గాల్లో 71 మంది అభ్యర్థులు దాఖలు చేసిన అన్ని సెట్ల నామినేషన్లు వివిధ కారణాల వల్ల తిరస్కరణకు గురయ్యాయి. జిల్లాలోని ఐదు అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో 261 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, స్క్రూట్నీలో 71 మంది నామినేషన్లు తిరస్కరణకు గురికాగ, 190 మంది నామినేషన్లు చెల్లుబాటు అయ్యాయి. ఎక్కువగా మేడ్చల్ నియోజకవర్గం నుంచి, తక్కువగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి నామినేషన్లు దాఖలయ్యాయి. ఇక మేడ్చల్ నియోజకవర్గం నుంచి ఎక్కువ, ఉప్పల్ నుంచి తక్కువ నామినేషన్లు తిరస్కరణకు గురైనట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు.

నియోజకవర్గం	నామినేషన్ల స్వీకరణ	నామినేషన్ల తిరస్కరణ	బరిలో..
1.మేడ్చల్	105	38	67
2.మల్కాజిగిరి	49	8	41
3.కుత్బుల్లాపూర్	32	10	22
4.కూకట్‌పల్లి	38	12	26
5.ఉప్పల్	37	3	34

బజార్‌ఘాట్‌లో ఘోర అగ్నిప్రమాదం

- 9 మంది మృతి
- సెల్లార్‌లో అక్రమంగా నిల్వచేసిన రసాయనాలే ప్రమాదానికి కారణం

వివరాలు మెయిన్‌లో..









నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
మంగళవారం | నవంబర్ 14 2023 | www.navatelangana.com

ప్రజల జీవితాలతో దోబూచులాటలా!

నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రజా జీవితంలో ప్రజలతో దోబూచులటలెందుకాడు తున్నారో, ఎన్నికల బరిలో తప్పుడు సమాచారలెందుకిస్తున్నరో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు సమాధానం చెప్పాలని జూబ్లీహిల్స్‌స్వతంత్రఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ అన్నారు. ఈ మేరకు సోమవారం సోమాజి గూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమా వేశంలో లీగల్ టీం అరవింద్ యాదవ్, హైదర్, చక్రిలతో కలిసి మాట్లా డారు. మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తన కుటుంబానికి న్యాయం చేయని వారు ప్రజలకెలా న్యాయం చేస్తారో చెప్పా లని ప్రశ్నించారు.గోపీనాథ్ రెండుపెళ్లిళ్ల సమాచారం దాచి పెట్టారని, కానీ అధికారులు తప్పులను ఎత్తి చూపకుండా వాటిని అమలు చేయడం వెనుక మతలబేంటని ప్రశ్నించారు. స్క్రూటిలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అజారుద్దీన్ నామి నేషన్ దాఖల్లో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయలేదని, అదే విధంగాక్రిమినల్ కేసులు దాచి పెట్టారన్నారు. అఫిడవిట్ విషయాన్ని రిటర్నింగ్ అధికారికి పలుమార్లు వివరించిన చర్యలు తీసుకోలేదన్నారు. స్వతంత్ర అభ్యర్థుల విషయంలో కఠినంగా వ్యవహరించిన ఆర్వో ప్రధాన పార్టీల అభ్యర్థుల విషయంలో ఉదారంగా వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు అన్నారు. సోమవారం ఈ విషయమై మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేస్తామన్నారు.

విజయం తథ్యం..లక్ష మెజారిటీతో గెలుపొందుతా..

- **ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్**

నవతెలంగాణ-ముషీరాబాద్

ఎన్నికల్లో విజయం తనని వరిస్తుందని లక్ష మెజారిటీతో గెలుపొందుతానని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు.ఎన్నికల ప్రచారంలో బాగంగా సోమవారం నియోజకవర్గంలోని ముషీరాబాద్ డివిజన్‌లో ఆదర్శ నగర్ వైయస్సార్ పార్క్ తదితర బస్తీల్లో కార్యకర్తలు నాయకులతో కలిసి ఎమ్మెల్యే ముఠా గోపాల్ పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ బిజెపిలు చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. ఇది ప్రజలు గమనిస్తున్నారని ఏ బస్తీకి వెళ్లిన ప్రజల వద్ద నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఇల్లు ప్రతి గడప ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పొందుతున్నారన్నారు. నియోజకవర్గంలో మరల బీఆర్ఎస్ జండా ఎగరవేసి లక్ష మెజారిటీతో గెలుపొందుతానని ఆశాభా వం వ్యక్తం చేశారు.ఈ పాదయాత్రలో యువ నాయకులు ముఠా జైసింహ, డివిజన్ ప్రెసిడెంట్ నర్సింగ్ ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా



శ్రీధర్ రెడ్డి, అరుణ్ కుమార్, శ్రీధర్ చారి, ముచ్చకుర్తి ప్రభాకర్, నాయకులు పాల్గొన్నారు

అగ్ని ప్రమాదం చాలా బాధాకరం

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

నాంపల్లి బజార్‌ఘాట్‌లోని కెమికల్ గోదాంలో అగ్ని ప్రమాదం జరగడం చాలా బాధాక రమని నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సిహెచ్. ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం మృతుల కుటుంబ సభ్యులను కలిసి వారిని ఓదార్చినట్లు ఈ సందర్భంగా తెలియజేశారు.



ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

నాంపల్లి నియోజకవర్గంలో రెడ్ హిల్స్ డివిజన్‌లో బీఅర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సీహెచ్. ఆనంద్ కుమార్ గౌడ్ గడపగడపకు వెళ్లి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కూరగాయల మా ర్కెట్ వద్ద ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు రెడ్ హిల్స్ డివి జన్ అధ్యక్షులు శ్రీఅహ్మద్‌అలీ, పార్టీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ సీహెచ్ ప్రియాంకగౌడ్, పార్టీ నాయ కులు కార్యకర్తలు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేల కోట్లు దోచుకున్న సీఎం కేసీఆర్



- **సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర రాజేష్**

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని ప్రభుత్వ భూములను విక్రయించి వేల కోట్లు దోచుకున్నారని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర రాజేష్ ఆరోపించారు.సోమవారం నారాయణగూడలో పార్టీ గ్రేటర్ హైదరాబాద్ జిల్లా కమిటీ సమావేశం పార్టీ గ్రేటర్ కన్వీనర్ ఎస్.కె ఆదామ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయలే దని, ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తప్పుడు వాగ్దా నాలతో ప్రజలను మరోసారి మభ్యపెట్టి ఓట్లు వేయించుకు నేం దుకు బీఆర్ఎస్ కుట్రలు చేస్తుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకుండా 30 లక్షల మంది నిరు ద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుకుందని విమర్శించారు. కొత్త రేషన్ కార్డు లు, 57 ఏళ్లు నిండిన వారందరికీ పింఛన్లు, నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, కేజీ టు పీజీ ఉచిత విద్య, ఇంటికో ఉద్యోగం లాంటి హామీలను ఎందుకు నెరవేర్చ లేదని ఆయన ప్రశ్నించారు.ధరణి పేరుతో ప్రజల భూములను కొల్లగొడు తున్నారని, దీంతో రైతులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు.ఐదున్నర లక్షల కోట్లు అప్పు చేసి లక్షా ఇరవై వేల కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ భవిష్యత్తు సీఎం కేసీఆర్ కమిషన్ల కక్కుర్తితో ప్రమాదంలో పడిందన్నారు.ఇప్పటికే రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన మళ్లీ దోచుకునేందుకే మూడోసారి అధికారం కావాలంటున్నారని ధ్వజమెత్తారు.త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టాలని ప్రజలందరికీ ఆయన సూచిం చారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్.రామ చందర్, ఎం.పాండు నాయక్, ఎం.గోవింద్ నాయక్, నవీన్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

గన్‌ఫౌండ్రిలో మొగిలి సునీతరావు ప్రచారం

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

గోషామాల్ నియోజకవర్గంలోని గన్‌ఫౌండ్రిలో సోమవారం కాంగ్రెస్ అభ్యర్థి మొగిలి సునీతరావు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిం చారు. చేయి గుర్తుకు ఓటువేసి తనను గెలిపి ంచాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు ఉషశ్రీ, మీడియా ఇన్‌ఛార్జి కరణ్ సింగ్, కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు నేషనల్ మాదిగ రాజకీయ పోరాట సమితి మద్దతు

- **నేషనల్ మాదిగ రాజకీయ పోరాట సమితి ఫౌండర్ మెంబర్ బీఎన్ రమేష్ మాదిగ**

నవతెలంగాణ - ముషీరాబాద్

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు నేషనల్ మాదిగ రాజకీయ పోరాట సమితి పూర్తి మద్దతిస్తుందని ఫౌండర్ మెంబర్ బిఎన్ రమేష్ మాదిగ అన్నారు.ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేషనల్ మాదిగ రాజకీయ పోరాట సమితి ఫౌండర్ మెంబర్ బీఎన్ రమేష్ మాదిగ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై వారికి మద్దతు ఇస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఎమ్మె ల్యే ముఠా గోపాల్ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కా రానికి కృషి చేశారన్నారు. అటువంటి నాయకునికి మద్దతు తెలిపి అభివృద్ధికి తోడ్పడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీ నగర్ డివిజన్ అధ్యక్షుడు ముఠారపు రాకేష్‌కుమార్, ముఠా నరేష్,ప్రధాన కార్యదర్శి పోతుల శ్రీకాంత్, ఎర్రం శ్రీనివాస్ గుప్త, పి.రాజ్‌కుమార్, గాంధీనగర్ డివిజన్ ఇన్‌ఛార్జి బొట్టు శ్రీనివాస్, అజయ్ ముదిరాజ్,వై శ్రీనివాస్, సాయి (లడ్డు), ప్రభాకర్,ఈ సురేష్ మాదిగ,టి సంపత్ మాదిగ,జి.నాగరాజుమాదిగ, మహేష్ మాదిగ, డియాకి ఈ దుర్గాప్రసాద్ మాదిగ, ఎం వెంకట య్య మాదిగ, విజయలక్ష్మి మాదిగ,ఏ ఎల్లయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా అనూహ్యారెడ్డి

నవతెలంగాణ-హిమాయత్ నగర్

భారతీయజనతపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా 'కోవిద సహృదయ ఫౌండేషన్' వ్యవస్థాపకురాలు, తెలంగాణ రాష్ట్ర జానపద వృత్తి కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ జి.అనూహ్యారెడ్డి నియమితులైయ్యారు.ఈ మేరకు నియమాక పత్రాన్ని సోమవారం పార్టీ అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి అనూహ్యారెడ్డికి అందజేశారు.కోవిడ్ సమయంలో అన్ని వర్గాల ప్రజలకు విస్తృతమైన సేవలందించిన అనూహ్యారెడ్డిని కార్యవర్గ సభ్యురాలిగా నియమించడం ఆనందంగా ఉందని కిషన్‌రెడ్డి తెలిపారు. పార్టీకి విధేయురాలిగా ఉంటానంటూ అనూహ్యారెడ్డి తెలిపారు.



సమస్యలపై గొంతెత్తేది కమ్యూనిస్టులే

(మొదటి పేజి తరువాయి)

ఎప్పుడూలేని స్థాయికి మోడీ పాలనలో నిరుద్యోగం, మహి ళలపై దాడులు, కుల దురంకార హత్యలు పెరిగాయని చెప్పారు. శాసనసభలో సీపీఐ (ఎం) అభ్యర్థులు లేని లోటు స్పష్టంగా కనబడు తున్నదన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో సీపీఐ(ఎం)ను గెలిపిస్తే ప్రజా సమస్యలపై శాసనసభలో గలమెత్తుతానని, నియోజకవర్గం



అభివద్ధికి కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జి.రాములు, కే. రమేష్, డి.సైదులు, కష్ణ ప్రసాద్, శంకర్, పి.లక్ష్మి, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన యువ నాయకుడు మహేష్

నవ తెలంగాణ - ముషీరాబాద్

బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ అభివృద్ధి పథకాలు చూసి ఆకర్షితులై ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సమ క్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ముషీరాబాద్ నియోజకవర్గం చెందిన యువ నాయకులు మహే ష్ ఈ సందర్భంగా కేటీఆర్ పార్టీ కండువాని కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ముషీ



రాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ గెలుపుకు కృషి చేస్తానన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
మంగళవారం | నవంబర్ 14 2023 | www.navatelangana.com

బోరబండ డివిజన్‌లో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో బోరబండ డివిజన్‌లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, యువ కులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో, విష్ణువర్ధన్‌రెడ్డి, హైదరాబాద్ సిటీ మైనారిటీ సీనియర్ నాయకుడు సోహైల్ భాయ్ పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ యూత్‌ని అన్నీ విధాలా ప్రోత్స హిస్తుందన్నారు. మాగంటి గోపీనాథ్ వారికి బీఆర్ ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలో పార్టీ లోకి ఆహ్వానిం చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణమోహన్, డివిజన్ నాయకులు విజయ్‌కుమార్, కో ఆర్డినేటర్ విజయ సింహా రెడ్డి, ఇన్‌చార్జి చిన్నా, మున్నా, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

చాదర్‌ఘాట్‌లో సూపర్ మార్కెట్ ప్రారంభం



నవతెలంగాణ-బంజారా హిల్స్

నగరంలోని మలక్‌పేటలోని చాదర్ ఘాట్‌లో అవర్లీ ఫ్రెష్ సూపర్‌మార్కెట్ తన కొత్త స్టోర్‌ను అత్యాధునిక సదుపాయంతో అత్యధిక నాణ్యత గల ఉత్పత్తులను ప్రజలకు అందుబాటు ధరలోనే ఉండే విధంగా నూతన స్టోర్‌ను సోమవారం సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్‌తో పాటు గ్రోత్ డైరెక్టర్ మహమ్మద్ ఇక్బాల్ కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లా డుతూ ప్రస్తుతం దేశంలో కరోనా అనంతరం దినసరి కూలీలు చిరు వ్యాపారులు కార్మికులు కర్ష కులు ఏదైనా వస్తువు కొనేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అటువంటి వారి ఆకలి దప్పిక తీర్చడానికి తమ వంతు సహకారంగా సామాజిక దృక్పథంతో ఆలోచించి వ్యాపార ధోరణి ఆలోచన లేకుండా కార్మికుల జీవితాలు బాగుంటే చాలన్నారు. తాము ప్రజల ఆరోగ్యా న్ని దృష్టిలో ఉంచుకొని నగరంలో జీవిస్తున్న జీవనశైలికి అనుగుణంగా ఎప్పటికప్పుడు తాజా వస్తువులను అనే ట్యాగ్ లైన్‌తో ఈ స్టోర్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. అవర్లీ ఫ్రెష్ సూపర్ మార్కెట్‌లో తాజా పండ్లు,కూరగాయలు, కిరాణా సామాగ్రి, బేకరీ పాల ఉత్పత్తులు మొదలైన వాటి ఆకట్టుకునే శ్రేణిని అందిస్తు కస్టమర్ల అవసరాలను తీర్చడానికి గృహావసరాల శ్రేణిని వస్తు వులు కూడా అందుబాటులో ఉంటాయని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సికింద్రాబాద్ ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ తథ్యం

సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలో సౌకర్యాలు కల్పనకు పెద్దపీట

బీఆర్ఎస్ సీనియర్ నేత సుంకు రాంచందర్



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజక ‘వర్గ ప్రజలకు ఎప్పటికి అందు బాటులో ఉండే నాయకుడు ఎమ్మెల్యే పద్మరావు అని, బీఆర్ ఎస్ సికింద్రాబాద్ నియోజకవర్గ సీనియర్ నేత సుంకు.రాం చం దర్ అన్నారు. సోమవారం ప్రచా రంలో భాగంగా ఆయన అన్ని వర్గాలకు చెందిన ప్రజలు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘా లతో పద్మారావు కలిసి పోయే నేత అని, సమస్యా ఉంటే అర్థరాత్రి అయిన అక్కడి చేరుకొని పరిష్కరించటానికి అయిన ముందుంటారన్నారు. అయిన తిరుగులేని నాయకత్వంకు ఉదాహ రణయే గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఐదుకు ఐదు డివిజ న్లను గెలిపించుకున్న మాస్ లీడర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ నేత, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, నిత్యం అందుబాటులో ఉండే పద్మరావును ఓటర్లు కారు గుర్తు పై ఓటు వేసి గతంలో కన్నా ఎక్కువ మెజార్టీతో గెలిపించాలని రాంచందర్ కోరారు. ఎన్నికల ముందు వచ్చి మాయమాటలు చెప్పే వారిని స్థానికులు నమ్మరని, అభ్యర్థుల గుణగణాలపై కూడా స్థానికంగా ఉన్న ప్రజలకు ఓటర్స్‌కు తెలుసన్నారు.

గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్టు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

రహమత్‌నగర్‌లో డివిజన్ పరిధిలో గంజాయి అమ్ముతున్నవ్యక్తి అరెస్టు చేసిన ఘటన జూబ్లీ హిల్స్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోలీసులకు స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు జూబ్లీ హిల్స్ ఎక్సైజ్ పోలీసులు రహమత్‌నగర్‌లోని ఒక ఇంటిని సోమ వారం తనిఖీ చేశారు. ఒక ఇంట్లో మాగాణి సాయి వంశి (21) అనే నిందితుడు 300 గ్రాముల గంజాయితో పట్టుబడినట్లు, అనంతరం సాయివంశిని విచారించగా అతడు ధూల్ పేటలో ఒక వ్యక్తి నుండి గంజాయి కొని రహమత్‌నగర్, యూసఫ్ గూడలోని కస్టమర్‌లకు అమ్ముతున్నట్లుగా తెలిసిందని, దీనిపై మరింత లోతుగా విచారించినట్లు జూబ్లీహిల్స్‌లోని ఎక్సైజ్ స్టేషన్ సీఐ వాసు దేవరావు, సబ్ ఇన్‌స్పెక్టర్‌చారిలు తెలిపారు. ఎంతమంది గంజాయి తెచ్చి అమ్ముతున్నారో తెలుసుకుంటామని, వెంటనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మరోసారి ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే

నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా

తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అని సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీని వాస్ యాదవ్ అన్నారు. శనివారం రాత్రి సనత్‌నగర్‌లోని జెక్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2014కు ముందు రాష్ట్ర ఏర్పాటు పై అనేక మందికి ఎన్నో అనుమానాలు ఉండేవని, ముఖ్యమంత్రి శ్రీ కల్వ కుంట్ల చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆ అనుమాలన్ని తొలగిపోయాయని చెప్పారు. ఏ ప్రాంతం వారైనా ఇక్కడ నివసిస్తున్న వారందరికి ముఖ్యమంత్రి కేసీఆర్ తమ బిడ్డలుగానే భావించిందన్నారు. 2014 కు ముందు నగరంలో తరచూ కర్ఫ్యూ అమలులో ఉండటం, వివిధ రకాల ఇబ్బందులను నగర ప్రజలు ఎదుర్కొన్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే హైదరాబాద్ నగరంలో నూతన ఫ్లైఓ వర్‌లు, అండర్‌పాస్‌ల నిర్మాణం, రోడ్లఅభివృద్ధి, ఫుట్‌పాత్‌ల నిర్మాణం వంటి అనేక అభి వృద్ధి పనులు చేపట్టి విశ్వనగరంగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.సనత్ నగర్ ప్రజల తాగు నీటి ఇబ్బందులను దూరం చేసేందుకు మంచినీటిరిజర్వాయర్‌నునిర్మించామన్నారు. నియోజకవర్గ పరిధిలో బల్కంపేట ఎల్లమ్మ దేవాలయం, కనకదుర్గమ్మ, మహంకాళి అమ్మ వారి ఆలయం వంటి వివిధ ఆలయాలను ఎంతో అభివృద్ధి చేశామని, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సమస్యలను పరిష్కరిస్తూ అభి వృద్ధి కోసం కృషి చేస్తూ వస్తున్నానని చెప్పారు. మరోసారి ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. కొలన్ లక్ష్మిబాల్‌రెడ్డి, రాఘవయ్య, శ్రీహరి, సుబ్బ రాజు, సురేష్ చౌదరి, విశ్వనాధ రాజు, అనం తరెడ్డి, మల్లారెడ్డి, సురేష్ గౌడ్, బాష, సుమ, రమ, నాగమణి, పాల్గొన్నారు.

24 నామినేషన్ల స్క్రూట్నీ ఆమోదం

నవతెలంగాణ- సుల్తాన్ బజార్

గోషామహల్ శాసనసభ నియోజక వర్గంలో నామినేషన్ల ప్రక్రియలో భాగంగా సోమ వారం నిర్వహించిన స్క్రూట్నీలో 24 నామినేషన్లను ఆమోదించామని నియో జక వర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి విక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. నియో జక వర్గం ఎన్నికల నామినేషన్లను 39మంది అభ్యర్థులు 54 నామినేషన్లు దాఖలు చేశారన్నారు. వీటిని అభ్యర్థుల నామినేషన్ల పత్రాలను వారి సమక్షంలోనే పరిశీలించి సరైన పత్రాలు లేని 15 నామి నేషన్లను తిరస్కరిచామని తెలిపారు. 24 మంది అభ్యర్థుల నామినేషన్ల ను ఆమోదించినట్లు వివరించారు.

మాజీ కార్పొరేటర్, టీపీసీసీ కార్యదర్శి శీలం ప్రభాకర్ మృతి



నవతెలంగాణ-బేగంపేట్

మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ నాయకులు శీలం ప్రభాకర్ మృతి పట్ల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన ప్రభాకర్ చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మరణించారు. విషయం తెలుసుకున్న మంత్రి రాంగోపాల్‌పేటలోని వారి నివాసంలో పార్థీవ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి, సంతా పాన్ని తెలియజేశారు.

కృష్ణారావు గెలుపు కోసం ప్రచారం



నవతెలంగాణ-కంటోన్మెంట్

కూకటపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విజయం కోసం సోమవారం ఓల్డ్ బోయినపల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం రసింహ యాదవ్ విస్తృత ప్రచారం నిర్వ హించారు. నాయకులతో కలిసి బస్తీలలో ఇంటింటి పాదయాత్ర చేశారు. దీనిలో భాగంగా చాకలి కొట్టులో బట్టలుఇస్త్రీ చేస కృష్ణారావును గెలిపించాలని ఓటర్లకు కోరారు.

నాంపల్లి ఘటనపై డిప్యూటీ మేయర్ దిగ్భ్రాంతి

నవతెలంగాణ-ఓయూ

నాంపల్లి బజార్ ఘాట్‌లో జరిగిన అగ్ని ప్రమాదం పై గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తీవ్ర సం తాపాన్ని ప్రకటించారు. తక్షణమే పటిష్టమైన సహాయక చర్యలు చేపట్టాలని జోనల్ కమి షనర్, డిప్యూటీ కమిషనర్‌ను ఆదేశించారు. అదే విధంగా గాయపడ్డ వారికి బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని, నాంపల్లి అగ్ని ప్రమాద మృతులకు కుటుంబాలకు ప్రభుత్వ పరంగా 5లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించనున్నట్లుగా మంత్రి కేటీఆర్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఎప్ప టికప్పుడు అప్రమత్తంగా ఉంటూ తగు చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ, డీఆర్ఎఫ్ అధికా రులకు ఆదేశించారు.

మైనార్టీ సంక్షేమానికి ముఖ్యమంత్రి కృషి

ఎమ్మెల్యే ముఠా గోపాల్ ,ఎమ్మెల్సీ ప్రభాకర్



నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రత్యేక కృషి చేశారని అని ముషీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ముషీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్, బిఆర్ఎస్ ఇంచార్జ్ ఎమ్మె ల్సీ ఎమ్మెన్ ప్రభాకర్, ఎక్కాల నందుతో కలిసి ముస్లిం మైనార్టీ నేతలు సోమవారం గాంధీనగర్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఠా గోపాల్ మాట్లా డుతూ తాగునీరునే సక్రమంగా సర ఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభు త్వం మైనార్టీల సంక్షేమానికి రూ.4 వేల కోట్లు కేటాయించడం ఓట్ల కోసమే మాట్లాడుతున్నారన్నారు. మైనార్టీ నాయకులు షరీవుద్దీన్ మా ట్లా డుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే మైనార్టీల సంక్షేమానికి పెద్ద పీట వేశా రని, భవిష్యత్తులోనూ బిఆర్ఎస్ మైనార్టీలకు అండగా ఉంటుం దన్నారు. సమావేశంలో నాయకులు మహమ్మద్ అలీ, నబిల్ అహ్మద్, అక్బర్ అలీ, అతిఖ్ ఆర్‌రహమాన్, ఆరీఫుద్దీన్ పాల్గొన్నారు.

కుటుంబసభ్యులతో దీపావళి పండుగను జరుపుకున్న మంత్రి



నవతెలంగాణ-బేగంపేట్

వెస్ట్ మారేడ్ పల్లిలోని తన నివాసం వద్ద మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదివారం దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా రాష్ట్ర ప్రజలకు మంత్రి దీపావళి శుభాకాంక్షలను తెలియజేశారు. రాష్ట్ర ప్రజలు అంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. మంత్రి కుమారుడు, బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, మనవడు తారక్‌లతో కలిసి మంత్రి బాణసంచా కాల్చారు.

బీజేపీకి బండపల్లి సతీష్ రాజనామా



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్‌లో బీజేపీకి భారీ షాక్ తగిలింది. సీనియర్ నేత, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,గత ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీ చేసిన బండపల్లి సతీష్ బీజేపీకి రాజీనామా చేశారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి తన రాజీనామా లేఖను పంపారు. 2018 ఎన్నికల్లో సికింద్రా బాద్ నుంచి పోటీచేసిన బండపల్లి ఓటమి పాలయ్యారు. అయితే పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్న ముఖ్య నేతల హామీ కార్యరూపం దాల్చకపోవడం, తన తరువాత పార్టీలో చేరిన వారికి టికెట్ ఇవ్వడంతో బం డపల్లి సతీష్ మనస్తాపానికి గురైనట్టు తెలుస్తోంది. పార్టీలో పనిచేసే వారికి విలువ ఇవ్వడం లేదన్న అభిప్రాయంతో తన దారి తాను చూసు కోవాలన్న నిర్ణయానికి వచ్చారు. సికింద్రాబాద్‌లోని తన నివాసంలో అనుచర వర్గంతో సమావేశమయ్యారు. ఆ తరువాత మీడియాతో మా ట్లాడుతూ తాను సికింద్రాబాద్ అసెంబ్లీ టికెట్ ఆశించాను కానీ పార్టీ అధి ష్టానం తనకు కాకుండా అర్హత లేని వ్యక్తికి టికెట్ ఇచ్చిందన్నారు. తాను బీజేపీ కోసం ఎంతగానో పనిచేశానని అయినప్పటికీ పార్టీ తన కష్టాన్ని గుర్తించలేదని పేర్కొన్నారు .సర్వేలు తనకు అనుకూలంగా ఉన్నా, ప్రజలు తనను గుర్తించినా పార్టీ గుర్తించకపోవడం బాధాకరమన్నారు. తాను నిత్యం సికింద్రాబాద్ ప్రజలకు సేవ చేసేందుకు,తను నమ్ముకున్న కార్య కర్తలకు అందుబాటులో ఉండడానికి త్వరలోనే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటి స్తానని పేర్కొన్నారు. ప్రస్తుతం బండపల్లి సతీష్ ఏ పార్టీవైపు వెళ్తారోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

పద్మారావు గౌడ్‌కు ఓటమి భయం పట్టుకుంది

కాంగ్రెస్ సికింద్రాబాద్ అభ్యర్థి ఆదం సంతోష్‌కుమార్



నవతెలంగాణ-ఓయూ

సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మరావుకు ఓటమి భయం పట్టుకుందని సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ అన్నారు. సోమవారం బౌద్ధనగర్ డివిజన్‌లో ఆదం సంతోష్ కుమార్ పాదయాత్ర చేపట్టారు. డివిజన్‌లోని అంబర్ నగర్, ఏకశిలా మెడికల్ హాల్, ఈశ్వరి బాయి నగర్, నారాయణ నగర్, అశోక్ నగర్, వారసిగుడ, బౌద్ధనగర్ ప్రాంతాల్లో పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్తూ తనను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఆదం సంతోష్ కుమార్‌ను గెలిపిస్తామని ప్రజలు హామీ ఇచ్చారు. ఈ సంద ర్భంగా సంతోష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ తాను చేపట్టిన పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మారావుగౌడ్‌కి ఓటమి భయం పట్టుకుందని అన్నారు. మాజీ కార్పొరేటర్ ఉమాదేవి,ఎలిజబెత్ రాణి, ప్రభ, రజిత, రాధ, వహీదుద్దిన్, షకీల్ ఖాన్, నజీర్, సందీప్ రాజ్,కృష్ణ వెంకటేశ్వర రావు (కొండల్),రాజు సాగర్, బబ్లూ, చక్రం, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానాన్ని ప్రారంభించిన శ్రీగణేష్



నవతెలంగాణ-కంటోన్మెంట్

అమావాస్యను పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశా రు. బీజేపీ కంటోన్మెంట్ నియోజకవర్గ అభ్యర్థి శ్రీగణేష్ సోమవారం 2వ వార్డు రసూల్‌పుర బీర ప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని బోర్డ్ సభ్యుడు సదాకేశవ్‌రెడ్డి, అభ్యర్థి శ్రీగణేష్ తదితరులు పాల్గొని ప్రారంభించారు.



న్యూబోయినపల్లి బాపూజీనగర్, జయ నగర్ చౌరస్తా నల్ల పోచమ్మ ఆలయం, చిన్నతోకట్ట కట్టమైసమ్మ ఆలయాల వద్ద ఆలయ కమిటీ నిర్వాహకులతో కలిసి బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో బాపూజీనగర్ నల్లపోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు ప్రేమ్ ముదిరాజ్. దుర్గయ్య, రామారావు, అజిత్, నర్సింహ్, జహంగీర్, మారుతీ గౌడ్, అదే విధంగా చిన్నతోకట్ట ఆలయం వద్ద జాజుల విట్టల్ రావు, విజయలక్ష్మి, సాయి, క్రాంతి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ సహకారంతోనే సనత్‌నగర్ అభివృద్ధి

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశంలో ఎప్పుడూ, ఎక్కడా జరగలేదని సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం సికింద్రాబాద్‌లోని ఎస్‌వీఐటీ ఆటోరియంలో సనత్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతి థిగా హాజరయ్యారు. ముందుగా వర్కింగ్ ప్రెసిడెంట్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివ రిస్తూ చేస్తున్న ఎన్నికల ప్రచారం, ఓటు హక్కును వినియోగించుకో వా లని కోరుతూ చేస్తున్న ప్రచారం తీరును వివరించారు. నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన సాయి కిరణ్ యాదవ్‌ను ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ అభినందించారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మున్సిపల్ శాఖ మం త్రి అందించిన సహకారంతోనే సనత్‌నగర్ నియోజక వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేయగలిగామని, దేశంలో ఎక్కడా లేని విధంగా 24 గంటల విద్యుత్ సరఫరా, రోడ్ల అభివృద్ధి, త్రాగునీటి సమస్య పరిష్కారం, వైకుంఠ ధామాల అభివృద్ధి వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. సనత్‌నగర్‌లో హిందువులు, ముస్లిం లు, క్రిస్టియన్‌లు, సిక్కులు, నార్త్ ఇండి యన్స్ వివిధ వర్గాలు, ప్రాంతాలకు చెందిన వారు నివసిస్తున్నారని, వారి సమస్యలను పరి ష్కరిస్తూ వారిని తగు విధంగా గౌరవిస్తూ వస్తున్నామని చెప్పారు. తనపై ఉన్న అభిమానంతో ఎవరికి వారు స్వచ్ఛందంగా ప్రచారం నిర్వహిస్తున్నారని, వారందరికీ అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, కార్పొరేటర్‌లు కొలన్ లక్ష్మి బాల్ రెడ్డి, హేమలత లక్ష్మీపతి, మహేశ్వరి శ్రీహరి, మాజీ కార్పొరేటర్ లు అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్, నామన శేషుకుమారి, ఆకుల రూప హరికృష్ణ, ఉప్పల తరుణి, కిరణ్మయి, డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్‌గౌడ్, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శీలం ప్రభాకర్ మృతికి సంతాపం



నవతెలంగాణ-ఓయూ

రాంగోపాల్ పెట్ డివి జన్ మాజీ కార్పొరేటర్ శీలం ప్రభాకర్ మృతి పట్ల డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ సంతాపం తెలిపారు. సోమ వారం ఆయన భౌతిక కాయా నికి నివాళులర్పించి తన సంతాపం తెలిపారు. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకొనేందుకు నిరంతరం శ్రమిస్తూ తన ప్రత్యే కతను శీలం ప్రభాకర్ చాటుకున్నారని పద్మారావు గౌడ్ నివాళులర్పించారు.

మాజీ కార్పొరేటర్ శీలం ప్రభాకర్ కన్నుమూత



నవతెలంగాణ-బేగంపేట్

రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ టీపీసీసీ కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ ప్రభాకర్ సోమవారం కన్నుమూశారు. ఈ నెల 7వ తేదీన ద్విచక్ర వాహనంపై వెళుతూ రోడ్డు ప్రమాదానికి గురైన ఆయన సికింద్రాబాద్లోని కిమ్స్-సన్షైన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతో సోమవారం ఉదయం కన్నుమూ శారు. ఆయనకు బార్య కవిత, ఇద్దరు కుమారులు. ఒక కుమార్తె ఉన్నారు. శీలం ప్రభాకర్ తండ్రి శీలం రాందాస్ 1978 నుంచి 1983 వరకు సనత్నగర్ నియో జకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పనిచేశారని, శీలం ప్రభాకర్ 2002లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా రాం గోపాల్ పేట్ డివిజన్ నుంచి కార్పొరేటర్ విజయం సాధిం చారు. అప్పుడు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా విజయం సాధించిన ఏకైక వ్యక్తి శీలం. సోమవారం ఆయన మరణవార్త తెలు సుకున్న పలువురు నాయకులు, కార్య కర్తలు, అభిమానులు దీవీకాలనీలోని ఆయన నివాసానికి వచ్చి నివాళులు అర్పి ంచారు. మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్, డిప్యూటీ స్పీకర్ టీ.. పద్మారావు, మాజీ రాజ్యసభ సభ్యులు వి హన్మంతరావు, కార్పొరేటర్లు చీర సుచిత్ర. కొం తం దీపిక, మహేశ్వరి, సామల హేమ, సనత్నగర్, సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కోట నీలిమా, అదం సంతోష్, మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్రెడ్డి, మాజీ కార్పొరేటర్లు శీలంకు ఘనంగా నివాళులు అర్పించారు.

శీలం ప్రభాకర్ మృతి కాంగ్రెస్‌కి తీరని లోటు

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ



నవతెలంగాణ-బేగంపేట్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామ్ గోపాల్పేటకు చెందిన శీలం ప్రభాకర్ మృతి కాం గ్రెస్ పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభా ప్రభాకర్ తనకు సోదరీల దిశా నిర్దేశం చేసేవాడని, కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం శ్రమించాడని తెలిపారు. అనంతరం డాక్టర్ కోటా నిలిమ వారి కు టుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, వారి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. శీలం ప్రభాకర్ భౌతికకాయానికి నివాళులర్పించిన నీలిమ గారు ఆమె అంతిమ యాత్ర చివరి వరకు పాల్గొని, స్మశాన వాటికలో కన్నీటి వీడ్కోలు పలికారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
మంగళవారం | నవంబర్ 14, 2023 | www.navatelangana.com

నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ కాలనీ, బస్తీలకు చెందిన సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కె .పి.వివేకానంద్‌ని వారి నివాస కార్యాలయం వద్ద కలిసి దీపావళి శు భాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా వివిధ శుభకార్యాలకు ఆహ్వానిస్తూ ఎమ్మెల్యేకి ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు తీస్తున్నదన్నారు.

కాంగ్రెస్‌ను ఆదరించి గెలిపించండి



- **ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**

నవతెలంగాణ-మల్కాజిగిరి

ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించి ఈ ఎన్నికల్లో గెలిపించాలని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. సోమవారం ఈస్ట్ ఆనంద్ డివిజన్ పరిధిలోని సప్తగిరి కాలనీలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేలన కార్యక్రమంలో మైనంపల్లి పాల్గొని కాలనీవాసుల మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో 6 పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు ఉమేష్ సింగ్, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్, సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగు నింపేది కాంగ్రెస్



- **కొలను హనుమంత్ రెడ్డి**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్రంలోని పేద, బడుగు బలహీన, కార్మిక, కర్షక, భవన నిర్మాణ కూలీల, జీవితాల్లో వెలుగు నింపేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి కొలను హనుమంత్ రెడ్డి అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ రంగారెడ్డి నగర్ డివిజన్ ఐడీపీఎల్, రంగారెడ్డి నగర్ ఆస్ బెస్టాస్ కమాన్ వద్దగల శ్రీ భవాని శ్రమశక్తి భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు నాగప్ప, బాలాజీ, ఉపాధ్యక్షులు మోహనరావు, సలహాదారులు మొహమ్మద్ ఖాన్, మహమ్మద్ యూసుఫ్‌ల ఆధ్వర్యంలో శ్రీ శ్రమశక్తి భవన్ నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పేదల సంక్షేమాన్ని మరిచి వారి స్వార్థం కోసమే పాలించారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడేదన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం సమస్యలను ప్రత్యేక చొరవతో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో భవన నిర్మాణ కార్మికులు హర్షం వ్యక్తం చేసి కొలన్ హన్మంత్ రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి వలసల జోరు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కేపీ హెచ్‌బీకి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు బైరెడ్డి రాధిక రెడ్డి, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆమెతోపాటు మరో 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా జరగని పనులు నేడు ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసి చూపించారన్నారు. ఇటువంటి అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ తిరిగి ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే మాధవరం గెలుపొందాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ పార్టీలో చేరామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్ బాబురావు కేపీ హెచ్‌బీ నాయకురాలు జ్యోతిరావు పాల్గొన్నారు.

గాంధీ విజయం కోసం సమిష్టిగా కృషి చేయాలి



- **కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ కాలనీ వాసులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశమై రానున్న ఎన్నికల కార్యాచరణ గురించి చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో, ఎమ్మెల్యే గాంధీ తోడ్పాటుతో ఆల్విన్ కాలనీ డివిజన్‌ను అలాగే దత్తాత్రేయ కాలనీని కూడా అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. అందరూ బీఆర్ఎస్ పార్టీ విజయం కోసం సమిష్టిగా పనిచేసి గాంధీకి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. పోలింగ్ బూత్ లలో ఇంచార్జ్ లను నియమించే బాధ్యత కూడా మనమే తీసుకుని ప్రతి బూత్ లోను ఇన్‌చార్జ్ లను నియమించాలని అన్నారు. వచ్చే ఎన్నికలలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని, బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, ఉపాధ్యక్షులు కాశినాథ్ యాదవ్, శివరాజ్ గౌడ్, జగదీష్, వెంకటేష్, రాములుగౌడ్, మల్లేష్, యాదగిరి, సిద్దయ్య ప్రదీప్ రెడ్డి, కె.అశోక్, డి.సత్యనారాయణ, భాస్కర్, కూర్మయ్య, సాయిగౌడ్, నాగరాజు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంతోనే ప్రజా సంక్షేమం



- **మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్రంలో బీఆర్ఎస్ అవినీతి పాలనలతో విసిగిపోయిన ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఇందిరమ్మ రాజ్యంతోనే ప్రజా సంక్షేమం సాధ్యమని మహిళా కాంగ్రెస్ జిల్లా నాయకురాలు, మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఆమె ఆధ్వర్యంలో గడపగడపకు ఆరు గ్యారెంటీలను వివరిస్తూ ప్రజల్లో ఉత్తేజాన్ని నింపుతున్నారు. ఈ కార్యక్రమానికి ఈ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి, ఐ.ఎన్.టి.యు.సి. రాష్ట్ర కార్యదర్శి గూడ ఐలయ్యగౌడ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థి కొలను హనుమంత్ రెడ్డిని చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి యాదగిరి, గూడ సాయి ప్రవీణ్, జై మంగ లాల్, మహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

'సంక్షేమం కోసం పనిచేసే బీఆర్ఎస్ పార్టీకే మా మద్దతు'



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్‌లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఎన్నికల ప్రచారం నిర్వహించగా "మా సంక్షేమం కోసం పనిచేసే బీఆర్ఎస్ పార్టీకే" మా సంపూర్ణ మద్దతు అంటూ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ బౌరంపేట ముదిరాజ్ సంఘం ఏకగ్రీవ తీర్మానం చేసి మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ గత పాలకుల హయాంలో ఎటువంటి పూడికతీతకు నోచుకోక చెరువులో అస్తవ్యస్తంగా ఉంటూ ఆ చెరువులపై ఆధారపడి జీవనం కొనసాగించే వారి బ్రతుకులు ప్రశ్నార్థకంగా ఉండేవన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మిషన్ కాకతీయ ద్వారా చెరువుల్లో పూడిక తీయడం, ముదిరాజ్ కులస్తుల అభివృద్ధి కోసం ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమంతో నాడు ఇతర రాష్ట్రాల నుండి చేపలను దిగుమతి చేసుకునే మనం, నేడు ప్రభుత్వ సంస్కరణలతో ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసే స్థాయికి అభివృద్ధి చెందామన్నారు. మనకోసం, మన సంక్షేమం కోసం నాయకుడు సీఎం కేసీఆర్ మార్గదర్శకత్వంలోని బీఆర్ఎస్ పార్టీకి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, బౌరంపేట్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శంభీపూర్ భాగయ్య, ప్రధాన కార్యదర్శి మన్నె శేఖర్ ముదిరాజ్, చింత మల్లేష్ ముదిరాజ్, తలారి దశరథ ముదిరాజ్, దుగురి సత్యనారాయణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

దీపాలు వెలిగిస్తుండగ భార్య, భర్తలు మృతి



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి ప్రేమ్ విజయనగర్ కాలనీలో గల వెంకటేశ్వర అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న రాఘవరావు(82) అతని సతీమణి రాఘవమ్మ(79) దీపావళి పండుగ సందర్భంగా ఆదివారం దీపాలు వెలిగిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు చీర అంటుకొని భర్త మృతి చెందగా భార్య 80 శాతం గాయాలతో గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
మంగళవారం | నవంబర్ 14, 2023 | www.navatelangana.com

అభివృద్ధిని చూసి 'కారు' గుర్తుకు ఓటు వేయండి



- మర్రి మమత రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హయంలో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రిరాజశేఖర్ రెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి మర్రి మమత రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం ఆమె మౌలాలి లో ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటి ఇంటికి వెళ్లి బీఆర్ఎస్ కరపత్రాలు పంపిణీ చేసి మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి మర్రిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో మల్కాజిగిరిలో గణనీయమైన అభివృద్ధి జరిగిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ పేదలకు చేరాయన్నారు. మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తోందని, త్వరలో ఆయా సంక్షేమ పథకాలు మళ్లీ అందచేస్తామని ఆమె చెప్పారు

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కందాడి జ్యోత్స్నా శివారెడ్డి

నవతెలంగాణ-బాలానగర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఒక బలమైన రాజకీయ శక్తిగా నేటి నవతరం నాయకురాలు కందాడి జ్యోత్స్న శివారెడ్డి కుత్బుల్లాపూర్‌లో అధికార పార్టీని ఓడించి కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు కష్టపడి పని చేయాలని ఆమె కోరారు. ఆదివారం ఎమ్మెల్యే టికెట్ ఆశించినా ఏమాత్రం నిరాశ చెందకుండా అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ కోసం బస్తీలలో ప్రచారం నిర్వహిస్తూ అభ్యర్థి కొలన్ హనుమంత్ రెడ్డిని అత్యంత మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను గడపగడపకూ వివరిస్తున్నారు. ప్రజలు ఆలోచించి ఓటర్లు అవినీతి ప్రభుత్వానికి చరమగీతం పాడాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు, సలహాలు కోసం సంప్రదించవచ్చు

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలో ఎన్నికల అంశాలకు సంబంధించి ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల పరిశీలకులకు సలహాలు, సూచనలు, ఫిర్యాదులు చేయవచ్చని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. జిల్లాలోని మేడ్చల్ (43), నియోజకవర్గం జనరల్ అబ్జర్వర్ ఎస్.కె.జైన్, మల్కాజగిరి (44), ఉప్పల్ (45) నియోజకవర్గాల ఎన్నికల జనరల్ అబ్జర్వర్ పూర్వా గార్గ్‌ను, కుత్బుల్లాపూర్ (45), కూకట్‌పల్లి (46) నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్ అమన్ మిట్టల్‌ను నియమించినట్టు తెలిపారు. ఎన్నికల సంబంధిత అంశాలపై ఫిర్యాదులు చేయాలనుకునేవారు మేడ్చల్ (43) నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్ ఎస్.కె.జైన్ నెంబర్ 73370-47775కు ఫోన్ చేయవచ్చని, మేడ్చల్ రిటర్నింగ్ ఆఫీస్‌లో ప్రతిరోజూ 12 గంటల నుంచి 1 గంటల మధ్యన నేరుగా కలువవచ్చని తెలిపారు. మల్కాజిగిరి (44), ఉప్పల్ (45) నియోజకవర్గాల ఎన్నికల జనరల్ అబ్జర్వర్ పూర్వా గార్గ్ నెంబర్ 73370-47776, వీరిని కలెక్టరేట్‌లోని మొదటి అంతస్తు లో ఎఫ్ - 26 లో ప్రతిరోజూ సాయంత్రం 4-5 గంటల మధ్యన నేరుగా కలువవచ్చని తెలిపారు. కుత్బుల్లాపూర్ (45), కూకట్‌పల్లి (46) నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్ అమన్ మిట్టల్ నెంబర్ 73370-47778 ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్, ప్రగతినగర్‌లో ప్రతిరోజూ సాయంత్రం 4-5 గంటల మధ్యన నేరుగా కలువవచ్చని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు అబ్జర్వర్లు జిల్లాలోనే ఉండి ఎన్నికల సంబంధిత అంశాలను పరిశీలిస్తారని కలెక్టర్ తెలిపారు.



కాంగ్రెస్ సభ్యులందరూ సమన్వయంతో ఉండాలి

- కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరు సమన్వయంతో ప్రశాంతంగా ఉండాలని కూకట్‌పల్లి కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం బాలాజీ నగర్ డివిజన్‌లో టీ అంజయ్య నగర్, సాయిబాబా నగర్, ప్రగతి నగర్, ముస్కాపేట, చిత్తరమ్మ బస్తీలలో, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో అర్డినేటర్ డాక్టర్ సత్యం శ్రీరంగం, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరావు, బ్లాక్ ప్రెసిడెంట్ తుము వేణు లతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కాలనీ వాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రణాళిక ద్వారా ఎన్నికల కోడ్ రూల్స్ పరిధిలో ప్రచారం పాదయాత్ర గానీ ఇతర సమావేశాలు జరుపుకుంటున్నామన్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో ఓడిపోతామనే భయం బీఆర్ఎస్ నాయకులలో మొదలైందన్నారు. ఫీజు రియంబర్స్ ఇవ్వకుండా విద్యార్థులను చదువు కోనివ్వకుండా చేసి, కొత్తగా నీ భీనామీలకు ప్రైవేట్ కాలేజీలకు పరిమిషన్ ఇచ్చి విద్యను అంగట్లో సరుకులాగా అమ్ముకుంటున్నావన్నారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల భరోసా ఇస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో ఉన్నా మేము ఎక్కడ గల్లీలోఉన్నా మీరెంత అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంటెస్ట్ కార్పొరేటర్ మోహిన్, డివిజన్ అధ్యక్షులు కృష్ణ, మహిళా అధ్యక్షురాలు మారుతీ, యూత్ అధ్యక్షులు హరి, శంకర్, రమేష్, అక్బర్, వివిధ కాలనీ వాసులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



విద్యార్థుల జీవితాల్లో వెలుగులు వెల్లివిరియాలి



- బాపూజీ పాఠశాలలో ఘనంగా దీపావళి వేడుకలు
- కరస్పాండెంట్ నవ్వా ప్రభాకర్ రావు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థుల జీవితాల్లో వెలుగులు వెల్లివిరియాలని దివ్యమైన దీపావళి అందరూ సంతోషంగా జరుపుకోవాలని బాపూజీ హై స్కూల్ చైర్మెన్, కరస్పాండెంట్ నవ్వా ప్రభాకర్ రావు అన్నారు. దీపావళి పర్వదినం పురస్కరించుకొని జగద్గిరిగుట్ట వెంకటేశ్వర నగర్‌లోని బాపూజీ పాఠశాల గ్రౌండ్స్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య దీపావళి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ ఆయన సందర్భంగా మాట్లాడుతూ చిన్నప్పటినుండే విద్యార్థులకు పండగల విశిష్టతలను తెలియజేస్తున్నామన్నారు. అందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు టపాసులు పేర్చి సందడి చేశారు.

శంభీపూర్ రాజు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-దుండిగల్

ప్రభుత్వ వీప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జ్ శంభీపూర్ రాజు సమక్షంలో బాచుపల్లి ప్లజెంట్ విల్లాస్‌కు చెందిన ప్రగతి విద్యా సంస్థల అధినేత, టీడీపీ నాయకులు సంకినేని శ్రీధర్ రావు తన అనుచరులతో కలిసి సోమవారం శంభీపూర్ కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్సీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. పార్టీలోలో చేరిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్సీ తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు శ్రీధర్ రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రత్నాంజి, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, సాయిరాం, శివ, దేవరాజ్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మల్కాజిగిరి ముఖ్య నాయకులతో సమావేశం



నవతెలంగాణ-సిటీబ్యూరో

బీఆర్ఎస్ మల్కాజిగిరి అసెంబీ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి సోమవారం ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు శంభీపూర్ రాజుతో కలిసి మల్కాజిగిరి నియోజకవర్గ బీఆర్ఎస్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ శ్రేణులు, ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ మన ఇంటి పార్టీ అని, ప్రభుత్వం చేపట్టిన అభవద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ గెలుపునకు సమన్వయంతో పని చేయాలని కోరారు. తన గెలుపు కోసం అహర్నిశలు కషి చేస్తున్న పార్టీ నేతలు, కార్యకర్తలకు మర్రి రాజశేఖర్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

జీడిమెట్ల కెమికల్ గోదాంలో అగ్నిప్రమాదం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

దీపావళి రోజు జీడిమెట్ల పీఎస్ పరిధిలోని పైప్ లైన్ రోడ్డులో గల ఓ కెమికల్ గోదాంలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. రెండు ఫైరింజన్లతో మంటలు ఆర్పేసేందుకు ప్రయత్నించిన ముగ్గురు జీడిమెట్ల ఫైర్ సిబ్బందికి తీవ్ర అస్వస్థత గుర్తై, గాయాలయ్యాయి. హుటహుటిన స్థానిక ఆస్పత్రికి వారిని తరలించారు. ప్రస్తుతం ఫైర్ సిబ్బంది చికిత్స పొందుతున్నారు. శ్వాసకోశ, కండ్ల మంటలతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు.



కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ లోక్ సత్తా పార్టీకి చెందిన షేక్ వసిం, షేక్ అజీజ్ తో పాటు 35 మంది ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో, ఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే కృష్ణారావు నిరంతరం మైనార్టీల సంక్షేమం కొరకు పాటుపడతారని ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారన్నారు. ఒకపక్క అభివృద్ధి మరొక పక్క సంక్షేమం మరోపక్క మతసామరస్యాన్ని పాటిస్తూ, అందరూ అన్నదమ్ముల వలే కలిసి ఉండేటట్లు శాంతిభద్రతలు కల్పిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి తమ మద్దతు నిచ్చి కారు గుర్తుకు ఓటు వేసి మాధవరం కృష్ణారావును గెలిపించుకుంటామని తెలిపారు. నవతెలంగాణ-కూకట్‌పల్లి

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మేడ్చల్-ఉప్పల్

మంగళవారం | నవంబర్ 14, 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్‌తోనే పేదలకు న్యాయం

- శామీర్ పేట జెడ్పీటీసీ అనిత లాలి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుదర్శన్

నవతెలంగాణ-శామీర్ పేట



బీఆర్ఎస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందని జెడ్పీటీసీ అనిత లాలి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విలసాగరం సుదర్శన్ అన్నారు. శామీర్‌పేట మండలంలోని ఎరుకల సంఘం నాయకులు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మంత్రి మల్లారెడ్డికి అండగా ఉంటామని సోమవారం శామీర్‌పేట జెడ్పీటీసీ మహంకాళి అనిత లాలి, బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు విలాసాగరం సుదర్శన్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా మండల సంఘం నాయకులు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కె. రాములు, సాయికుమార్, లక్ష్మణ్ ,యాదగిరి, వెంకటేష్, సాయిదేవ్ ,నాగేష్ ,సంతోష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదల బతుకులు బాగుపడతాయి

- కాంగ్రెస్ మేడ్చల్ అభ్యర్థి వజ్రేష్ యాదవ్
- తుంకుంట మున్సిపాల్టీలో ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం



నవతెలంగాణ-శామీర్‌పేట

కాంగ్రెస్‌తోనే పేదల బతుకులు బాగుపడతాయని మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. తుంకుంట మున్సిపాల్టీలో సోమవారం మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. మహిళలు, యువకులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలివచ్చి ప్రజలకు కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు వివరించారు. జై కాంగ్రెస్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేయడం కాంగ్రెస్ శ్రేణుల్లో గెలుపు తథ్యమని ఉత్సాహంగా ముందుకు సాగారు. కాగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ దళితులు 40 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వలేదని, సమస్యల వలయంలో తుంకుంట మున్సిపాలిటీ కొట్టుమిట్టాడుతున్నదన్నారు. మున్సిపల్ పరిధిలో ఎవరు ఇండ్లు కట్టినా రూ. 2లక్షలు లంచం ఇస్తేనే కట్టుకోవాలని మల్లారెడ్డి మనుషులు గుండాలగా వేధిస్తున్నారని ఆరోపించారు. అంతేగాక ఇండ్లకు ఇష్టమొచ్చినట్లు టాక్స్‌లు వేస్తున్నారని, మున్సిపల్ చైర్మెన్, కమిషనర్ లకు విధులు లేవని అంతా మల్లారెడ్డి మనుషులు ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తున్నారని విమర్శించారు. మల్లారెడ్డి ప్రజాప్రతినిధులకు విలువ ఇవ్వడని.. ఆయన టికెట్లు అమ్మిండు, మీరు కొనుక్కున్నారని..భయపడొద్దని ప్రజా ప్రతినిధులకు సూచించారు. దేవరాయాంజల్ లో దేవాదాయ భూముల్లో ఎవరెవరు కబ్జాల్లో ఉన్నారో ఎవరు బయపడొద్దు అని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే కమిటీ వేసి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతేగాక దేవాదాయ భూమిలో స్థానికులకు ఒక్క ప్లాట్ పట్టాలు ఇవ్వకుండా, గ్రామస్తులను భయభ్రాంతులకు గురిచేస్తూ రూ. 5 లక్షలు తీసుకొని స్థానికేతారులకు గుడిసెలు వేయిస్తున్నాడని ఆరోపించారు. 'నేను బీసీ నేతను.. పోటీ చేస్తే మజా వస్తలేదని ఎద్దేవా చేస్తావా.. మేడ్చల్ అంటే నీ అబ్బ సొమ్ము నీ అయ్యా జాగిరా.. ఖబడ్దార్ మల్లారెడ్డి నీ పతనం మొదలైంది నిన్ను తరిమికొట్టే టైం ఆసన్నమైంది' అని వజ్రేష్ యాదవ్ హెచ్చరించారు. 'బ్రిటీషోనిలాగా నువ్వు వ్యాపారం చేయడానికి వచ్చి ప్రభుత్వ భూములు, శిఖం భూములు, ఎస్టీలను భయపెట్టి వారి టెనెంట్ భూములు ఎక్కడ ఎక్కడ ఉన్నాయో వాటిని ఎలా కొన్నావో నేను ఎమ్మెల్యే అయ్యాక నీ బారి నుంచి బాధితులకు రక్షించి వారి భూములు వారికి ఇప్పించి న్యాయం చేస్తాను' అని పేర్కొన్నారు. 'నియోజకవర్గంలో ఒక డిగ్రీ కళాశాల కూడా తీసుకురాలే... కేసీఆర్ నియోజకవర్గంలో వెజిటబుల్ మార్కెట్, కళాశాలుంటాయి ఇక్కడేందుకు లెవ్వు... గీర్మా పూర్ లో ప్రజలు బ్రిడ్జి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్రిడ్జి నిర్మాణానికి ఇంకెన్నేండ్లు కావాలి. చివరకు ఇండ్ల స్థలాలు ఇస్తానని చెప్పి జర్నలిస్టులను కూడా మోసం చేసినవ్ నువ్వు మనిషివా మనిషి రూపంలో ఉన్న రాక్షసునివా' అని ఆగ్రహం వ్యక్తంచేశారు. 'నీకు మేడ్చల్‌లో పోటీలేదన్నావ్ కదా మజా వస్తలేదన్నావ్ కదా మల్లారెడ్డి ఇప్పుడు ఎన్నికలొచ్చినయి కదా ఇక్కడా నిన్ను గెలువనియ్య నీకు చుక్కలు చూపిస్తా' అని ఛాలెంజ్ చేశారు.

స్థానిక సమస్యలు మీద తనకు అవగాహన ఉందని,మాస్టర్ ప్లాన్ తయారు చేసి పరిష్కరిస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అంగన్వాడీ, కింది స్థాయి ఉద్యోగులకు న్యాయం చేస్తానన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక జర్నలిస్టుల కు ఇండ్ల స్థలంతోపాటు రూ. 5 లక్షలతో ఇల్లు కట్టిస్తానని హామీ ఇచ్చారు. కాగా మున్సిపల్ వ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, యువకులు పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి మహిపాల్ రెడ్డి, నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు బిమీడి జైపాల్ రెడ్డి, శామీర్ పేట అధ్యక్షుడు శంకర్ గౌడ్, కౌన్సిలర్లు మధుసూదన్ రెడ్డి, పూజ భరత్ సింగ్, మాజీ జెడ్పీటీసీ బాలేష్, తెలంగాణ ఉద్యమకారులు దేవరశెట్టి రాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



దీపావళి పండుగ సందర్భంగా కుషాయిగూడకు చెందిన సామాజికవేత్త డాక్టర్ చంద్రకళ మీన్స్ వృద్ధాశ్రమంలో పండ్లు బట్టలు పంపిణీ చేశారు. పేదలకు సాయం చేయాలని సామాజిక సంకల్పంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు చంద్రకళ తెలిపారు. లైన్స్ క్లబ్ తో పాటుగా తన ట్రస్టు ఆధ్వర్యంలో కూడా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు ఆమె చెప్పారు. రానున్న రోజుల్లో పేదల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానన్నారు.

నవతెలంగాణ-కాప్రా

సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్‌లో చేరికలు



- మంత్రి మల్లారెడ్డి

నవతెలంగాణ-కీసర

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్ పార్టీలోకి ఇతర పార్టీల నుంచి వలసలు భారీగా పెరుగుతున్నాయని మంత్రి మల్లారెడ్డి అన్నారు. కీసర మండలం రాంపల్లి దయారా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గంగి మల్లేష్, గంగి బాలయ్య, గంగి కష్ణ, గంగి ఆంజనేయులు, గంగి ప్రభాకర్‌తో పాటు 50 మంది వివిధ పార్టీల నేతలు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికి అందాయని, అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని కోరారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. పార్టీలో చేరిన యువకులు నాయకులు రాబోయే ఎన్నికల్లో కష్టపడి పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కషి చేయాలన్నారు. మేడ్చల్ నియోజకవర్గం లో తాను చేసిన అభివృద్ధి ఏ ఎమ్మెల్యే చేయలేదని అన్నారు. రాంపల్లి దాయరా సర్పంచ్ గరుగుల అండాలు మల్లేష్ ,వార్డు సభ్యుడు కందాడి శ్రీకాంత్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ మీసాల మల్లేష్ బిఆర్ఎస్ నాయకులు కౌకుట్ల వరకాంత్ రెడ్డి ,బందెలా పరమేష్ ,మీసాల భాస్కర్ ,మీసాల మల్లేష్ ,నర్సింగ్ రావు పాల్గొన్నారు.



బీఎల్ఆర్‌కు మద్దతు తెలిపిన కమ్మ సంఘం

నవతెలంగాణ-కాప్రా

మీర్ పేట్ హౌసింగ్ బోర్డు డివిజన్ లో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, గడ్డిపాటి వెంకటేశ్వర రావు (చిన్న), శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కమ్మ సంఘం వారు నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో గడ్డిపాటి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, వ్యక్తిగతంగా ఎవ్వరికి ఏ అవసరం వచ్చినా తక్షణమే స్పందించి, అక్కడికక్కడే పరిష్కరించే గొప్ప మనసున్న వ్యక్తి ఎమ్మెల్యేగా ఉంటే అందరికి మంచి జరుగుతుందని బలంగా నమ్ముతూ, కమ్మ సంఘ సభ్యులందరూ కలిసి బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని అన్యాయంగా అరెస్ట్ చేశారని గతంలో మీడియా ముఖంగా 3 సార్లు ఖండించానని గుర్తుచేశారు. సీఎం కేసీఆర్ కమ్మ సామాజిక వర్గ అభివృద్ధికి కృషి చేస్తూ, కమ్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అరికెపూడి గాంధీ ఆధ్వర్యంలో, హైటెక్ సిటీ, ఖానా గూడ ప్రాంతంలో తెలంగాణ కమ్మ వారి సేవా సంఘాల సమాఖ్య వారికి దాదాపు రూ. 300 కోట్లు విలువ చేసే 5 ఎకరాల స్థలాన్ని కేటాయించారని గుర్తుచేశారు. అభివృద్ధి చేసిన పార్టీకి పట్టం కట్టాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీనీ భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

బృందావన్ కాలనీ వాసుల మద్దతు



సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకు పోతుంటే కాంగ్రెస్, బీజేపీ నాయకులు అమలుకాని హామీలిస్తూ తెలంగాణను ఆగం చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ, వారి మాయమాటలు నమ్మబోమంటూ.. పేదలకు నిత్యం సేవ చేసే బండారి లక్ష్మారెడ్డి లాంటి ప్రజా సేవకుడు ఉప్పల్ నియోజకవర్గానికి అవసరమని తెలుపుతూ ఏ.ఎస్. రావు నగర్ డివిజన్, బృందావన్ కాలనీ వాసులు, ప్రెసిడెంట్ సీతారాంరెడ్డి ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు. బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు.



దీపావళి పండుగ సందర్భంగా కుషాయిగూడకు చెందిన సామాజికవేత్త డాక్టర్ చంద్రకళ మీన్స్ వద్ధాశ్రమంలో పండ్లు బట్టలు పంపిణీ చేశారు. పేదలకు సాయం చేయాలని సామాజిక సంకల్పంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు చంద్రకళ తెలిపారు. లైన్స్ క్లబ్ తో పాటుగా తన ట్రస్టు ఆధ్వర్యంలో కూడా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు ఆమె చెప్పారు. రానున్న రోజుల్లో పేదల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానన్నారు.

నవతెలంగాణ-కాప్రా



బీఆర్ఎస్‌లో చేరిన గజ్జల నవీన్ రెడ్డి

నవతెలంగాణ-కాప్రా

కాంగ్రెస్ నాచారం డివిజన్ సీనియర్ నాయకులు గజ్జల నవీన్ రెడ్డి బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మంత్రి తన్నీరు హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
మంగళవారం | నవంబర్ 14, 2023 | www.navatelangana.com

అంబేద్కర్ కళాశాలలో కాళోజీకి నివాళి



నవతెలంగాణ-సిటీబ్యూరో

బాగ్ లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రజాకవి కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు కలిసి నివాళి అర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్, తెలుగుశాఖ అధ్యాపకులు కాళోజీ త్యాగాన్ని కొనియాడుతూ ప్రజా, సాహిత్య, రాజకీయ, భాషా, సాంస్కృతిక ఉద్యమాల్లో కాళోజీ వినిపించిన తన ధిక్కారపు స్వరాన్ని తెలంగాణ మాండలిక భాషను పెంపొందించేందుకు పట్టుదలతో చేసిన కృషిని, నా గొడవ పేరుతో తన కలాన్ని కదిపిన తీరును విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులు నిత్య అధ్యయనంపై దృష్టి పెట్టి సాహిత్య రచనకు పూనుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు డాక్టర్ రిషికాంత్, డాక్టర్ రత్నకుమారి, ప్రిన్సిపాల్ డాక్టర్ భవాని, అడ్మిన్ అధికారి కిరణ్ కుమార్, తెలుగు శాఖ అధ్యాపకులు ఎనుపోతుల వెంకటేష్, కిరణ్, శ్రావ్య, వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న మల్లారెడ్డి

నవతెలంగాణ-శామీర్ పేట



అనుభవ రాహిత్యంతో వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న రాజకీయ అజ్ఞాని చామకుర మల్లారెడ్డి అని తెలంగాణ మలిదశ ఉద్యమ కారులు దేవరశెట్టి రాజు విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం వస్తే అందరి బతుకులు బాగుపడతా యని 2001 నుంచి వ్యాపారం కుటుంబం వదులుకొని ఎన్నో అవమానాలకు తట్టుకుని పోరాడామని, తెలంగాణ రాష్ట్రం వచ్చాక కేసీఆర్ తెలంగాణ ద్రోహులకు అందలం ఎక్కించారని ఉద్యమకారులకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. మల్లారెడ్డి మంత్రి అయ్యాక పోతాయిపల్లికి వచ్చినప్పుడు గ్రామంలో మంచి నీటి సమస్య ఉందని, దోబీఘాట్ నిర్మించాలని, నూతన రేషన్ కార్డులు ఇవ్వాలని, పలు కాలనీల్లో సీసీ రోడ్లు , కమ్యూనిటీ హాల్ నిర్మించాలని తదితర విషయాలను మల్లారెడ్డి దృష్టికి తీసుకెళ్లాన్నారు. విడతలవారిగా పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. 5సంవత్సరాలుగా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మల్లారెడ్డి తీరు ఉందని నేటికి సమస్యలు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పోతాయిపల్లి కి వచ్చి ఓటు వేయబోమని వస్తే తరిమి కొడతామని మల్లారెడ్డిని హెచ్చరించారు

రె'బెల్స్' లేనట్టే..!

(మొదటి పేజీ తరువాయి)

జాబితా సిద్ధం చేసింది. దీనికి చాలా సమయం పట్టడంతో ఆశావహులు ఢిల్లీ, గాంధీ భవన్ చుట్టూ తిరిగారు. తొలుత ఎలాంటి ఇబ్బంది లేని మల్కాజిగిరి నుంచి డీసీసీ అధ్యక్షులుగా ఉన్న నందికంటి శ్రీధర్ దాదాపు ఖరారయ్యారు. చివరి రోజుల్లో స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరి టికెట్ దక్కించుకున్నారు. ఇక కుత్బుల్లాపూర్ నుంచి కొలన్ హనుమంత్, కూకట్‌పల్లి నుంచి బండి రమేష్, ఉప్పల్ పరమేశ్వర్‌రెడ్డి, మేడ్చల్ నుంచి వజ్రేష్ యాదవ్ పేర్లను కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. మేడ్చల్ నుంచి తీన్మార్ మల్లన్న టికెట్ ఆశించినా దక్కలేదు.

ఒకే ఒక్కడు..

టికెట్ దక్కని అసంతృప్తుల్లో చాలామంది ఈ ఎన్నికల్లో పోటీకి దూరంగానే ఉన్నారు. ఈ అంశం స్వతంత్ర ప్రధాన పార్టీల అభ్యర్థులకు కలిసొస్తుందని నమ్ముతున్నారు. టికెట్ దక్కని వారు రెబల్‌గా పోటీకి సిద్ధమయ్యేవారు కానీ ఈసారి కాంగ్రెస్‌లో అసంతృప్తులు బీఆర్ఎస్‌లో చేరారే తప్ప రెబల్‌గా పోటీ చేయడానికి ఉత్సాహం చూపలేదు. ఇక మేడ్చల్ టికెట్ ఆశించినా బీజేపీ రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి మాత్రం రెబల్‌గా నామినేషన్ దాఖలు చేశారు. ఉపసంహరణకు ఆ పార్టీ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు.

ఇతర పార్టీల్లోకి అసంతృప్త నేతలు

టికెట్ దక్కని నాయకులు ఇతర పార్టీల్లో చేరుతున్నారు. తన కుమారుడితో పాటు తనకు టికెట్ కావాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు బీఆర్ఎస్ ను వీడి.. కాంగ్రెస్‌లోకి వెళ్లారు. మైనంపల్లి రాకతో తనకు కాంగ్రెస్ టికెట్ దక్కలేదని డీసీసీ ప్రెసిడెంట్ నందికంటి శ్రీధర్ గులాబీ గూటికి చేరారు. బీఆర్ఎస్‌లో తగిన ప్రాధాన్యత, గుర్తింపు లేదని ఉమ్మడి రంగారెడ్డి ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కేఎం ప్రతాప్ కాంగ్రెస్‌లో చేరారు. తమకు కాంగ్రెస్ టికెట్ దక్కలేదని ఉప్పల్ బీ బ్లాక్ అధ్యక్షుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి అధికార బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో తగిన గౌరవం, గుర్తింపు ఇవ్వడం లేదని మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, జెడ్పీ చైర్మెన్ శరత్ చంద్రారెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో గుర్తింపు లేదని సీనియర్ నేత నక్కా ప్రభాకర్‌గౌడ్ మైనంపల్లితో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. నక్కా ప్రభాకర్‌గౌడ్ గత ఎన్నికల్లో బీఎస్పీ నుంచి పోటీ చేసి, ఓటమి పాలవ్వగా, తిరిగి బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ మేడ్చల్ టికెట్ ఆశించి భంగపడ్డ జెడ్పీ ఫ్లోర్ లీడర్ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంట్ పదవి కావాలని అలక బూనారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నేతలు మేడ్చల్ జిల్లాలో పార్టీలు మారి కొత్త కండువా వేసుకుంటున్నారు.



మేడ్చల్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

- **మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి**

నవతెలంగాణ-శామీర్ పేట

మేడ్చల్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. శామీర్ పేట మండలం అలియాబాద్ గ్రామంలో కంఠం కష్టారెడ్డి ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు సోమవారం సుధీర్ రెడ్డి సమక్షంలో భారీ సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డికి మళ్లీ పాలు పువ్వులు అమ్ముకునే రోజులు వస్తాయని జోస్యం చెప్పారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, ఎంసీ పల్లి మండల వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ శామీర్ పేట మండల అధ్యక్షుడు యాష్మి శంకర్ గౌడ్, ఎంసీపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, శామీర్ పేట ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సరసం అశోక్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేష్, సుధాకర్ రెడ్డి, మెడి మల్లేష్, రాం రెడ్డి , కష్ణ గౌడ్, మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీని ఆదరించండి.. అభివృద్ధి చేస్తాం

- **కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్**

నవతెలంగాణ-కీసర

కాంగ్రెస్ పార్టీ ని ఆదరించండి...అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ అన్నారు.కీసర మండలం చీర్యాల గ్రామంలో వివిధ పార్టీ లకు చెందిన యువకులు నక్క ప్రభాకర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనను అంతం చేయాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పథకాలను ప్రజలకు మరింతగా వివరించాలన్నారు. మంత్రి మల్లారెడ్డి మేడ్చల్ నియోజక వర్గానికి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. భూ కబ్జా లు, సెటిల్ మెంట్ లు చేస్తున్న మల్లారెడ్డిని ఎన్నికల్లో ఓడగొట్టాలన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ కు పెద్ద ఎత్తున ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కీసర మండల అధ్యక్షుడు కొల కృష్ణ యాదవ్ , సీనియర్ నాయకులు శివలింగాల శ్రీనివాస్ గౌడ్ , వేణు తదితరులు పాల్గొన్నారు.

వజ్రేష్ గెలుపు.. బోడుప్పల్ అభివృద్ధికి మలుపు

- **ఇంటింటికి ప్రచారంలో జెన్న రాజు**

నవతెలంగాణ-బోడుప్పల్



కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ గెలుపు బోడుప్పల్ అభివృద్ధికి మలుపని కాంగ్రెస్ బోడుప్పల్ నాయకులు జెన్నా రాజు అన్నారు. సోమవారం కార్పొరేషన్ పరిధిలోని 13 వ డివిజన్ లో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ తరపున ప్రవేశ పెట్టే ఆరు గ్యారెంటీల గురించి ప్రజలకు వరకు వివరించారు. ఈ సందర్భంగా జెన్నా రాజు మాట్లాడుతూ బోడుప్పల్ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. పేదల బ్రతుకులలో వెలుగులు నింపే శక్తి కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని వజ్రేష్ యాదవ్ గెలుపుతో పేదల జీవితాలు బాగుపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరగోండ మల్లేష్,జోగు సుధాకర్,జెన్నా ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

- **ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

నవతెలంగాణ-బోడుప్పల్



మేడ్చల్ గడ్డపై హస్తం జెండా ఎగురవేస్తామని అందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అహర్నిశలు శ్రమిస్తున్నారని కాంగ్రెస్ బోడుప్పల్ కార్పొరేషన్ అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ బోడుప్పల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి నేతృత్వంలో బోడుప్పల్, చెంగిచర్ల ప్రాంతాలలో ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం ఊపందుకుంది. కార్పొరేషన్‌లోని 28 డివిజన్లలో పార్టీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలిసి వజ్రేష్ యాదవ్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీల పథకాలను తప్పకుండా అమలు చేస్తుందని, పేద బడుగు వర్గాల ప్రజల సంక్షేమం కావాలంటే కాంగ్రెస్‌కే ఓటు వేసి గెలిపించాల్సిన అవసరముందని ప్రచారం చేస్తున్నారు. అందరికి అందుబాటులో ఉండే వజ్రేష్ యాదవ్ ను గెలిపిస్తే బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అన్నివిధాలుగా అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు విన్నవిస్తు న్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ స్థానిక అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, మేడ్చల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వజ్రేష్ యాదవ్ భారీ మెజార్టీతో గెలవబోతున్నారని ధీమావ్యక్తం చేశారు. కేసీఆర్ అవినీతి పాలనపై ప్రజలలో పూర్తిగా వ్యతిరేకత కనిపిస్తోందన్నారు. మేడ్చల్‌లో మంత్రి మల్లారెడ్డి అవినీతి, అక్రమాలపై నియోజకవర్గ ప్రజలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారని, ఈసారి ఎన్నికల్లో మల్లారెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధమవుతున్నారన్నారు. బోడుప్పల్ కార్పొరేషన్ ప్రజలకు మంత్రి ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చలేకపోయారని ఆరోపించారు. ప్రధానంగా దీర్ఘకాలంగా ఉన్న వక్ఫ్ బోర్డు సమస్యను పరిష్కరిస్తానని ప్రజలకిచ్చిన హామీని పూర్తిగా మరిచిపోయారన్నారు. వర్షాకాలంలో బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని వరదముంపునకు గురయ్యే కాలనీలలో ఎస్ఎన్‌డీపీ పనులు ఎక్కడికక్కడనే ఆగిపోయాయన్నారు. దీంతో వర్షాకాలం వచ్చిందంటే వేలాది మంది ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని జీవించాల్సివస్తోందన్నారు. బోడుప్పల్‌లోని ప్రధాన రోడ్లన్నీ గుంతలమయమైనా వాటిని బాగు చేయించడంలో మంత్రి మల్లారెడ్డి పూర్తిగా విఫలమయ్యారన్నారు. చాలా కాలనీలలో ప్రజలు కనీస వసతులు లేక నానా ఇబ్బందులు పడుతున్నా వాటిని పరిష్కరించడంలో మంత్రితో పాటు పాలకమండలి ఘోరంగా విఫలమైందన్నారు. కార్పొరేషన్ లోని ఏ డివిజన్‌కు వెళ్లినా కేసీఆర్ పాలనపై తీవ్రస్థాయిలో వ్యతిరేకత కనిపిస్తోందని, రాబోయే ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌ను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలోని పథకాలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తుందని పోగుల నర్సింహారెడ్డి స్పష్టం చేశారు. అన్ని కాలనీలలో కాంగ్రెస్ పార్టీకి పెద్దఎత్తున ప్రజల నుంచి స్పందన లభిస్తోందన్నారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు బొమ్మకు కల్యాణ్ కుమార్, పొద్దుటూరి శోభారాణి గుప్తా, కొత్త ప్రవంతి గౌడ్, తోటకూర అజయ్ యాదవ్, కొత్త దుర్గమ్మగౌడ్, సీనియర్ నాయకులు బొమ్మకు రమేశ్, కుర్రీ శివశంకర్, రాపోలు శంకరయ్య కొత్త కిశోర్ గౌడ్, తోటకూర చందర్ యాదవ్, కొత్త ప్రభాకర్ గౌడ్, షకీర్ హరినాథ్ రెడ్డి, తోటకూర రవీందర్ యాదవ్,పొద్దుటూరి వెంకటేష్ గుప్తా, యాదగిరి, ఆసర్ల బీరప్ప కురుమ, రాపోలు రామస్వామి, ఉప్పుగల్ల ప్రశాంత్,పసుల అమరేందర్ రెడ్డి బద్దుల సత్య నారాయణ యాదవ్, కందుకూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
మంగళవారం | నవంబర్ 14 2023 | www.navatelangana.com

మన అజ్ఞానం గురించి
తెలుసుకోవడమే నిజమైన జ్ఞానము.
అడ్డంకులకు కృంగిపోయేవారికి
ఎప్పుడూ అపజయమే వరిస్తుంది.
విజయం లభించాలంటే వాటినే
అనుభవాలుగా మార్చాలి.

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE AT: GUDIVADA.
I.A. NO.406 / 2021
IN
O.S.N.O 232 / 2021
BETWEEN:
Lingam Rama Krishna Prasad
....Petitioner/Plaintiffs
AND
1. Karumudi Sujana and Others 2. Karumudi Siva Naga Verendra S/o Durga Prasad, Hindu, Aged about 50 years, presently residing at Flat No: 1-B, Punnilily residency Apartment, Road No.4 Weaker Section Colony, Izzathanagar, Kothaguda, Telangana-500084.
...Respondent/Defendant

పై నెంబరు దావాలో IA / రెస్పాండెంట్‌కి శ్రీ కోర్టు వారు ప్రత్యేమ్నాయ ఉత్తర్వులు (Substituted Service) ఇచ్చినందున పై నెంబరు IA లో ఏదైనా అక్షేపములు యున్నయెడల ది.23-11-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా న్యాయవాది గారి ద్వారా హాజరై అక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షములో తీర్మానించబడును.

Adjournment Date 23-11-2023

Kambhampati Ravi,
G.J. William
Advocate, Gudivada.
Cell: 9885074158

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE AT: GUDIVADA.
O.S.N.O 232 / 2021
BETWEEN:
Lingam Rama Krishna Prasad ....Plaintiffs
AND
1. Karumudi Sujana and Others
2.Karumudi Siva Naga Verendra S/o Durga Prasad, Hindu, Aged about 50 years, presently residing at Flat No: 1-B, Punnilily residency Apartment, Road No.4 Weaker Section Colony, Izzathanagar, Kothaguda, Telangana-500084. ...Defendant

పై నెంబరు దావాలో 2nd Defendantకి శ్రీ కోర్టు వారు ప్రత్యేమ్నాయ ఉత్తర్వులు (Substituted Service) ఇచ్చినందున పై నెంబరు IA లో ఏదైనా అక్షేపములు యున్నయెడల ది.23-11-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా న్యాయవాది గారి ద్వారా హాజరై అక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షములో తీర్మానించ బడును.

Adjournment Date 23-11-2023

Kambhampati Ravi,
G.J. William
Advocate,Gudivada.
Cell: 9885074158

IN THE COURT OF THE PRINCIPAL. SENIOR.CIVIL JUDGE, RR. DIST. AT: L.B. NAGAR.
O. S. NO. 86 OF 2023
Between:-
Ballani Venkata Satyanaayana.,
.....Plaintif.
AND
Dumpula Venkata Laxmi Narayana.
.....Defendant

Dumpula Venkata Laxmi Narayana, S/o. Satyanarayana, R/o. Plot No. 28, H. No. 4-7-203/28, Padmavathi Colony, Hayathnagar, R.R. Dist, Hyderabad.

Whereas the Plaintiff filed the above Suit against you for recovery of a sum of Rs. 36,00,000/-
The above Suit is posted to **8-12-2023.** for your appearance. You are hereby summoned to appear either in person or through your pleader with your defense if any At 10-30 A.M. on the above said date before the Hon'ble, Court, failing which the Suit will be heard And determined exparte.

(BY ORDER OF THE HON'BLE, COURT)
K. MADHAVA REDDY
ADVOCATE
Plot No. 3, Above Union Bank of India, B.N. Reddy Nagar. Vanasthalipuram, Hyderabad-70.
9948334249, 9440434249

IN THE COURT OF THE HON'BLE VI ADDITIONAL DISTRICT JUDGE: R.R.DISTRICT: AT: KUKATPALLY
O.S.NO. 184 of 2023
Between:-
Kode Srinivas Babu and another
...Plaintiffs
And
The Tahsildar/M.R.O.
Serilingampally Mandal and others
...Defendants

To
All Concerned
Please take notice that, the above suit filed by the Plaintiffs to declare the Plaintiffs are the Legal Heir of Late Kode Suganda Pushpa Leelavathi @ K.S.P. Leelavathi in respect of her Lands i.e., i) Land admeasuring 2437 Sq. Yards or 2037 Sq. Meters, in Sy.No.70, situated at Serilingampally Village, Serilingampally Mandal, Ranga Reddy District, which is bounded by **North**: Part of Sy.No.70 Land belongs to Sri Lakshman Rao, **South**: Part of Sy.No.70 Land belongs to Sri M. Mohana Rao, **East**: Part of Sy.No.70 Land belongs to Smt. P. Premalatha, **West**: Part of Sy.No.70, Land belongs to Prakasa Rao & Madhava Rao, which is the **Suit Schedule "A" Property**, ii) Plot No.6 in Sy.No.169, 170/A, 170/B, 171/A, 171/B, admeasuring area 333 Sq Yards or 278.3 Sq meters, situated at Ramachandrapuram Village and Mandal, Now Sangareddy District, which is bounded by **North**: 30' Wide Road, **South**: Plot No.5, **East**: 30' Wide Road, **West**: Plot No.9, which is the **Suit Schedule "B" Property**, iii) Land admeasuring Ac.0.70 cents (or) 2832.80 Sq. Meters (or) 3387.53 Sq. Yards in Sy.No.488, land admeasuring Ac.1.23 cents (or) 4977.64 Sq. Meters (or) 5953.38 Sq. Yards in Sy.No.489, land admeasuring Ac.0.07 cents (or) 283.28 Sq. Meters (or) 338 Sq. Yards in Sy.No.541/1, thus total comes to Ac.2.00 cents, situated at Mulpur Village, Amruthallur Mandal, Guntur District, Andhra Pradesh State, which is bounded by **North**: Land belongs to K.Narsimha Rao, **South**: Land belongs to Government, **East**: Land belongs to Kolluri Narayana, **West**: Waste Water Canal, which is the as **Suit Schedule"C" Property** and the suit was filed against the Tahsildar, Serilingampally Mandal, R.R. District and others. Whereas the above suit was posted to 28/11/2023 for appearance of the persons who are concerned to the above persons or Late Kode Suganda Pushpa Leelavathi @ K.S.P. Leelavathi or above mentioned properties and those are directed to appear by person or through his/her/their advocate/s On.**28/11/2023** at 10.30 A.M, before the Hon'ble VI ADDITIONAL DISTRICT JUDGE, R.R.District at Kukatpally, otherwise the matter will be decide on merits

(By the order of the court).
Sri K.NagaPrasad,
Advocate & Associates,
O/o: Plot No.7 N/P, 11-11-189, Road No.2, Sowbagyapuram Colony, Kothapet, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: AT ALAIR
O.S.NO. 297 OF 2021
BETWEEN:
Kommareddy Venkata Narsimha Reddy ***.....Plaintiff***
AND
Gottam Krishna Reddy and others
.....Defendants

NOTICE

To
D-4. Smt. Parne Shobha, W/o Jalandhar Reddy, Age: 56 years. Occ: House Hold
D-5. Smt Gungula Janakamma, W/o: G. Narendhar Reddy, Age: 52 years, Occ: House Wife, D4 and D5 are R/o Clo. Gottam Krishna Reddy. Nagapuri Village. Cheryal Mandal, Siddipet District
D-6. Bomma Hima Mala, W/o. Murali, Age: 41 years, Occ: Employee, R/O: H.No.1-35, Boduppal, Medipally, Medchal-Malkajgiri District.

That the above case is filed by the plaintiff for Declaration of Title to declare me as Owner, Possessor; Title Holder in respect of suit schedule property and to declare the (1)Registered Sale Deed Doc No.10839/2009, dated 07-11-2009, (2)Registered Sale Deed Doc No.4778/2012, dated 26-06- 2012 and (3)Registered Settlement Deed Doc No.14717/2015, dated 29-07-2015 all are SRO - Yadagirigutta in respect of suit schedule property and also for Perpetual Injunction restraining the defendants from interfering into my peaceful possession over the sult schedule property, and the said case is posted on 22-11-2023 for your appearance and in case, if you the above addressees herein fail to attend before the above said court in the above said case on 22-11-2023 at 10.30 A.M., the matter will be decided ex parte.

//BY THE ORDER OF THE HON'BLE COURT//
G SREENIVAS REDDY
ADVOCATE: BHONGIR

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE. MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT : MEDCHAL
O.S.NO.655 OF 2023
Between
Maloth Moti Bai & others
.....Plaintiffs
AND
Maloth Venkatesh & another
.....Defendants

NOTICE

To
Whom so ever it may concerned
.....Defendant No.2

Please take notice that the above named Plaintiffs filed a suit for declaration of their status with the deceased **Maloth Deniya, S/o late M Sakru** and Declaration of Title and Perpetual Injunction in respect of owner and possessor of plot bearing No.40, admeasuring 194 44 Sq Yards or 162.55 Sq Meters in Sy.No.596/1 & 596/2, situated at Dundigal village which was formerly part of the Qutubullapur Mandal and is now under the Gandi maisamma -Dundigal Mandal, previously in the RR. District and presently in the Medchal - Malkajgiri District against **Maloth Venkatesh** and to whosoever it may concerned and the above said suit is posted on 04-12-2023 at 10:30 AM for appearance and answers if any.
Therefore, I, hereby requested you to appear in the above said suit proceedings in OS.No.655 of 2023 either in person or through an advocate on **04-12-2023** at 10:30 A.M. before the above Hon'ble Court, otherwise the matter will be decided in your absence as per law

// BY ORDER OF HON'BLE COURT //
PUSHADAPU SUBBA RAO
ADVOCATE
R/o.H.No.5-270/02, CHANDRA NAGAR, CHINTAL HYDERABAD-500 054
Ph: 9440346561

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: AT ALAIR
O.S.NO. 130 OF 2020
BETWEEN:
Konda Raghava Reddy ***.....Plaintiff***
AND
Sivayala Narahari ***.....Defendant***
To

NOTICE

Sivayala Narahari, S/o. Pochaiah, Age: 50 years, Occ: Business, R/o. H.No. 3-5-877/19/A, Old MLA Quarters, Hyderguda, Himayathnagar, Hyderabad.
That the above case is filed by the plaintiff for Specific Performance of Agreement of Sale, Dated: 15-07-2017 in respect of Suit schedule property situated at Mailargudem H/o Saidapur Revenue Village, Yadagirigutta Mandal, Yadadri-Bhuvanagiri District, and the said case is posted on 03-01-2024 for your appearance and in case, if you the above addressees herein fail to attend before the above said court in the above said case on 03-01-2024 at 10.30 A.M., the matter will be decided ex parte.

//BY THE ORDER OF THE HON'BLE COURT//
G SREENIVAS REDDY
ADVOCATE: BHONGIR

IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL DISTRICT JUDGE AT: L.B.NAGAR, RANGA REDDY DISTRICT COURTS
I.A.NO. 843 OF 2023
IN
O.S.NO. 753 OF 2013
BETWEEN:
Sri K.L.B.Kumar & Another
....Petitioners/Plaintiffs.No.1 and 2
AND
Sri Dharmendra Sharma & Others
....Respondents/ Defendants.No.1 to 4
Sri Dr.Appidi Sriram Reddy and others
...Respondents/Proposed Defendants.no.5 to 8

The above named Petitioners filed the above said suit before the Hon'ble IV Additional District Judge, L.B.Nagar, and also filed I.A.. to implead the Proposed Defendants.no.5 to 8. In which the Hon'ble Court has directed to serve the notices on **Respondent. No.7/Proposed Defendant.no.7** for the purpose of his appearance in the above said I.A.No.843/2023 in O.S.no.753/2013.
R7) 7) V.Srinivas Rao, S/o. V.Anjaneylu, Aged about 43 years, Occ: Nil, R/o.Sai Nagar, Madhapur, Hyderabad.

Please take notice that the above **I.A.No.843/2023** stands posted to **21-11-2023** for **Respondent.no.7 appearance,** thus you are required to appear before the above said Hon'ble Court either in person's or through an advocate/s on **21-11-2023 at 10-30 A.M,** failing which, the said I.A. will be decided Ex-parte.

(BY ORDER OF THE COURT)
(G.SHIVA KRISHNA)
Advocate
Flat No. G-2, H.No.11-5-8, Happy Home Castle Apart., Red Hills, Nampally, Hyderabad-500004.
Ph: 8886666909
Counsel for the Petitioners

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
I.A. No. 189 of 2022
IN
O.S. No. 83 of 2012
Between:
Sri.P.S.Ram Mohan Rao
.....Petitioner/Plaintiff
And
Smt Kodali Siva Parvathi and others,
....Respondents/Defendants
To,
Respondent No.4/Defendant No.4 ,
Sri.Karri Satyanarayana, S/o.Sri.Hanumantha Rao, aged Major, Occupation: Business, R/o.H.No.8-2-225/A/1/134, Pent House, Yadagiri Nagar, Yousufguda, Hyd

Whereas Sri.P.S.Ram Mohan Rao had filed the above I.A. (final decree petition) for sale of the suit schedule property against you and others. The Hon'ble Court was pleased to order summons to you by way of substituted service/paper publication. Hence you are hereby summoned to appear before this Honble court either in person or through an Advocate duly instructed on **07-12-2023 at 10.30 A.M,** and further you are hereby directed to file your defense and to produce the relevant documents, otherwise the above suit will be heard and determined in your absence.

(BY ORDER OF THE HON'BLE COURT)
M/S. K. KONDALA RAO ADVOCATES,
Counsel for the Plaintiffs.
Flat No.103, Dr. K.L. Rao Residency, Vidyanagar, Hyderabad – 44.

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited Vanastalipuram Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Smt. Gulani Krishna veni, W/o. Gulani Balesh**, approached our client for finance and accepted to deposit her title deeds in respet of her property i.e. **All that the piece and parcel of the House Site bearing Plot No.31, admeasuring 151 Sq.yards or 126.2 Sq.mtrs, in Survey No.17/3, Situated at Marripallyguda Village, Ghatkesar Mandal, Medeahl Malkajgiri District, under Edulabad Grampanchayath and Bounded as follows**:-
NORTH : Plot No.30
SOUTH : Village Boundary
EAST : 25 feet Wide Road & Neighbours Land
WEST : Plot No.24
towards security for the loan availed by her. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

S. SRINIVAS RAO
A. SUPRIYA
ADVOCATES
H.No. 2-19/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad-500039
Cell: 9948104019

IN THE COURT OF THE MACT CUM III ADDL. CHIEF JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD, TELANGANA
O.P.NO 1311 OF 2023
Between:
Bontha Bujji & Another
..... Petitioner
AND
Neeraj Kumar & Another
....Respondents
To..
1.Neeraj Kumar, S/o: Mahesh Yadav, Age: 22 years, Occ: TATA Ace Driver, R/O: 8-1-206/273, Udam Gadda, Mailardev Pally, Barkas, Hyderabad -500005 ...R1
Whereas the above named Petitioners have filed the above O.P. against you and another for grant of compensation under the M. V Act.
Please take notice that the above O.P. stands posted to **16-11-2023** for your appearance, you are required to appear before Hon'ble Court at 10:30 am on the above date either in person or through an advocate, failing which the matter will be decided exparte

// BY ORDER OF THE COURT//
C.SATISH KUMAR REDDY
ADVOCATE
Plot No: 36/1#3-125/36 Shanthinagar Colony, Uppal, Hyderabad-39. Cell : 9440039530

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: AT ALAIR
I.A. No. 1204 OF 2021
IN
O.S.NO. 297 OF 2021
BETWEEN:
Kommareddy Venkata Narsimha Reddy ***.....Petitioner/Plaintiff***
AND
Gottam Krishna Reddy and others
.....Responents/ Defendants
To

NOTICE

R-4. Smt. Parne Shobha, W/o. Jalandhar Reddy, Age: 56 years, Occ: House Hold
R-5. Smt. Gungula Janakamma, W/o. G. Narendhar Reddy, Age: 52 years, Occ: House Wife, D4 and D5 are R/o: C/o. Gottam Krishna Reddy, Nagapuri Village, Cheryal Mandal, Siddipet District.
R-6. Bomma Hima Mala, W/o. Murali, Age: 41 years, Occ: Employee, R/o: H.No.1-35, Boduppal, Medipally, Medchal-Malkajgiri District.
That the above case is filed by the plaintiff for Declaration of Title to declare me as Owner, Possessor; Title Holder in respect of suit schedule property and to declare the (1)Registered Sale Deed Doc No.10839/2009, dated 07-11-2009, (2)Registered Sale Deed Doc No.4778/2012, dated 26-06- 2012 and (3)Registered Settlement Deed Doc No.14717/2015, dated 29-07-2015 all are SRO - Yadagirigutta in respect of suit schedule property and also for Perpetual Injunction restraining the defendants from interfering into my peaceful possession over the suit schedule property, and the said case is posted on 22-11-2023 for your appearance and in case, if you the above addressees herein fail to attend before the above said court in the above said case on 22-11-2023 at 10.30 A.M., the matter will be decided ex parte.

//BY THE ORDER OF THE HON'BLE COURT//
G. SREENIVAS REDDY
ADVOCATE: BHONGIR

10

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

మంగళవారం | నవంబర్ 14, 2023 | www.navatelangana.com

దేవీరెడ్డి సుధీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

● ఆత్మీయ సమ్మేళనంలో కాలనీవాసుల హామీ



నవతెలంగాణ వనస్థలిపురం

సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ కటికరెడ్డి అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎల్.బి.నగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని గాంధీ నగర్,గాంధీ నగర్ సౌత్,సాగర్ కాంప్లెక్స్ ఫేస్ 1,సాగర్ కాంప్లెక్స్ ఫేస్ 2,శ్రీపురం కాలనీ సౌత్, శ్రీపురం నార్త్, గౌతమి నగర్ కాలనీల నందు కాలనీ వాసుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో మిమ్మల్ని భారీ మెజారిటీతో గెలిపించు కుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముద్దగోని రామ్మోహన్ గౌడ్,కుంట్లూరు వెంకటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ లక్ష్మీ ప్రసన్న, అనిల్ చౌదరి, మాధవరం నర్సింహారావు, సామ బుచ్చిరెడ్డి, గడ్డం మల్లేష్ గౌడ్, సుమన్ గౌడ్, శివశంకర్, పోగుల రాంబాబు,కాజా శ్రీనివాస్, బిఆర్ఎస్‌సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, మహిళా నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే

కరెంట్ కష్టాలు మళ్ళీ మొదలైనట్టే

ఎల్బీనగర్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-నాగోల్

కాంగ్రెస్ పార్టీని నమ్మి ఆ పార్టీకి అవకాశం కల్పిస్తే కరెంట్ కష్టాలు మొదలై పరిశ్రమలు, వ్యవసాయ రంగం కుంటుపడుతుందని ఎల్బీ నగర్ శాసనసభ్యులు బీఆర్ఎస్ అభ్యర్థి దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారం లో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోలు డివిజన్‌లోని ఫత్తుల్ల గూడ, పరిసర కాలనీలో పాదయాత్ర చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డికి ఆయా కాలనీలోని ప్రజలు పూలమాలలతో పాటు మంగళ హారతులతో ఘన స్వాగతం పలుకుతూ తమ మద్దతు ఎల్లప్పుడూ మీకే ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడు తూ కర్ణాటకలో కాంగ్రెస్ ఐదు గంటల విద్యుత్ సరఫరాలోనే విఫలమైన ప్రభుత్వం గా మిగిలి పోయిందని, తెలంగాణ లో బీఆం ఎస్ 24 గంటల విద్యుత్ సరఫరా చేసి రైతాంగానికి, పారిశ్రామిక వేత్తలను కాపాడుతు న్న ప్రభుత్వమ న్నారు. నిరంతరం రాష్ట్ర అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతున్న పార్టీ నాయకత్వా నికి నాయకులకు అండగా నిలుస్తూ ఆదరించి ఆశీర్వదించి మన నియో జకవర్గ అభివృద్ధికి మీ వంతు సహాయ సహకా రాలు అందించాలని ఆయన సూచిం చారు. గత ఐదు సంవత్సరాలు గా తాను చేసిన అభివృద్ధి పనులు నన్ను గెలిపిస్తా యని ఆయన భీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అనంతుల రాజిరెడ్డి, నాగోల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీ త ప్రశాంత్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, బీఆర్ ఎస్ నాయకులు సురువిరాజ్ గౌడ్, సతీష్ యాదవ్, సీతారాములు, రమేష్, కవిత,పలువురు సీనియర్ నాయకులు, ఉద్యమ కారులు, మహిళలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



టీడీపీ, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఎల్‌బినగర్ :

మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ డివిజన్ పరిధిలోని పలువురు టీడీపీ, బీఆర్ఎస్ పార్టీల నుంచి సీనియర్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. కొయ్యడ జనార్ధన్ గౌడ్, సుంకరి సత్తయ్య గౌడ్, నర్సింగ్ రావు,శేఖర్, ఎండీ స్టైల్ ఇస్మాయిల్, లక్ష్మణ్ అఖిల్, బిట్టు గౌడ్ ముఖ్య నాయకులు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరారు. రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతూ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కుమారుడు కిచ్చన్న అభిషేక్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బోయినీ శంకర్ యాదవ్, చిక్కుళ్ళ శివ ప్రసాద్,నల్లేంకి ధనరాజ్ గౌడ్,ఆకుల అరవింద్,మహమ్మద్ గుల్షన్,ఇమ్రాన్ అలీ,కలముల సంతోష్ రమేష్, అఫ్జల్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆశీర్వాదంతో మరోసారి గెలుస్తా

ఎమ్మెల్యే డాక్టర్ దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-సంతోష్ నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం ధర్మకర్త ఛాతిరి మధు సాగర్, పార్టీ సీనియర్ నాయకులు ప్రతీక్ నాయకులతో ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరిస్తూ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చంపాపేట్‌లో కాంగ్రెస్ మైనార్టీ విభాగానికి చెందిన సుమారు 300 మంది మైనార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సీఎం రాష్ట్రంలో మైనార్టీల కోసం అనేక అభివృద్ధి సంక్షేమ కార్య క్రమాలు చేపట్టారని, రానున్న ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో మరోసారి ఎమ్మెల్యేగా గెలుస్తానని ఎమ్మెల్యే డాక్టర్ దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు సభ్యులు, పెద్దలు నాయకులు పార్టీ శ్రేణులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరంలో కొనసాగుతున్న ఏనుగు జోరు..

ప్రచార రథాలను ప్రారంభించిన అభ్యర్థి కొత్త మనోహర్ రెడ్డి





నవతెలంగాణ-మీర్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గంలో బీఎస్పీ పార్టీ కొత్త మనోహర్ రెడ్డి ప్రచారం జోరందుకుంది. ఇంటింటి ప్రచారంలో ప్రజల నుంచి అపూర్వస్పందన వస్తుందని మహేశ్వరం నియోజకవర్గంలో బీఎస్పీ పార్టీ గెలవడం తథ్యమని అభ్యర్థి కొత్త మనోహర్ రెడ్డి భీమా వ్యక్తం చేశారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా జిల్లెలగూడ, గుమ్మడవెల్లి, తిమ్మాపూర్, రాచ లూర్, లేమూర్, సరస్వతి గూడలో ఇంటింటికి తిరిగి ఏనుగు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి కొత్త మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల రాజ్యం రావాలంటే బీఎస్పీ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటు వేయాల న్నారు. తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలన సాగుతోందని మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చి కేసీఆర్ కుటుంబం దోచుకుని తింటున్నారని ఆరోపించారు. నియో జకవర్గం అభివృద్ధి కోసం ఒకసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. నియోజకవర్గంలో బీఎస్పీ పార్టీ గెలిస్తే ప్రతి నిరుపేద కుటుంబానికి 60గజాల స్థలం ఇస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే పదవి లేకపోయిన కెఎంఆర్ ట్రస్ట్ ద్వారా దాదాపు 300మంది నిరుపేదలకు 60 గజల చొప్పున ఇంటి స్థలాన్ని పంపిణీ చేశానని తెలిపారు. ఏనుగు బొమ్మలతో ప్రచారం అందరిని ఆకట్టుకున్నాయి. బీఎస్పీ నాయకులు కెఎంఆర్ సైన్యం మహేశ్వరం మండల పరిధిలోని దుబ్బచర్ల, గాంధీ నగర్, కోళ్లపడకల్, పోరండ్ల తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో జిల్లా ఇంచార్జి మహేష్ చారి, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు నడ్డి నర్సింహా, కందుకూరు, మహేశ్వరం మండలల అధ్యక్షులు నవీన్, కట్టెల రాజశేఖర్, దుబ్బచర్ల గ్రామ అధ్యక్షుడు నరేష్, కోళ్లపడకల్ గ్రామ అధ్యక్షుడు నందిగామ శ్రీను, నాయకులు బైండ్ల చందు, శ్రీహరి, యాదగిరి, చైతన్య, రాజబాబు, అనిల్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి బ్యాచ్‌కి మీ ఓట్లతో బుద్ధి చెప్పాలి

● ఎల్‌బినగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధు యాష్కీ గౌడ్



నవతెలంగాణ-ఎల్‌బినగర్ :

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ జోరుగా ఎన్నికల ప్రచారం 6రోజుల నుండి కొనసాగుతుంది. కొత్తపేట మారుతినగర్ హనుమాన్ దేవాలయం దర్శించుకుని పాదయాత్ర ప్రారంభించి స్నేహపురి కాలనీ వరకు సాగింది. కార్యకర్తలు, ప్రజల రెట్టింపు ఉత్సాహంతో జై కాంగ్రెస్ నినాదాలతో కదం తొక్కారు. కొత్తపేట కాంగ్రెస్‌కి కంచుకోటనా! అన్నట్లుంది యాత్ర. సర్వ కుల మతాల ప్రజలు మంగళ హారతులు పడుతూ, బోనాలు తీస్తూ, దట్టీలు కడుతూ, ప్రార్ధనలు చేస్తూ మద్దతు పలుకుతున్నారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ మూసీనదిపై నిర్లక్ష్యం వల్ల ఈ నియోజకవర్గం కంపు కొడుతుంది. ఈ కబ్జా దారుడి చెరనుంచి విముక్తి కల్పించడానికి కొత్తపేట ప్రజలు పూనుకోవాలన్నారు. హయత్‌నగర్ గల్లీ నుండి ఢిల్లీకి ఎదిగిన నేను సాధ్యమైనన్ని నిధులు తీసుకొచ్చి ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని ఆవాసయోగ్యంగా, ఆదర్శ, ఆరోగ్య నియోజకవర్గంగా తీర్చిది ద్దుతానన్నారు. గంజాయి బ్యాచ్‌కి మీ ఓట్లతో బుద్ధి చెప్పాలని కోరారు. హస్తం గుర్తుకు ఓటు వేయాల ని అభ్యర్థించగా, మధన్నకే మా ఓటు అని ప్రజలు ప్రతిస్పందించారు. ఈ కార్యక్రమంలో జక్కిడి ప్రభాకర్ రెడ్డి,వజీర్ ప్రకాష్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు లింగాల కిషోర్ గౌడ్, షరీఫ్, టిజేఎస్ నాయకులు పల్లె వినయ్,రంగారెడ్డి,కాంగ్రెస్ మహిళ నాయకులు సుజాత రెడ్డి, రజిని,పుష్పలత గౌడ్, రాణి, శైలజ రెడ్డి యూత్ కాంగ్రెస్ అబ్దుల్ కరీం, చిన్నా గౌడ్, సాయి, విద్యార్థి నాయకులు తదిరులు పాల్గొన్నారు.

ఘనంగా దీపావళీ లక్ష్మి పూజ

● ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త



నవతెలంగాణ నాగోల్

దీపావళి పండుగను పురస్కరించుకొని ఆదివారం రాత్రి హైదరాబాద్ నాగోల్‌లో గల నివాసంలో జరిగిన శ్రీ లక్ష్మి పూజా కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస గుప్త పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు, అందరితో కలిసి పూజలు నిర్వహించి, అమ్మ వారి అన ుగ్రహము, ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలం గాణ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే దేవాలయాల అభివృద్ధి జరిగిం దని, దేవాలయాలలో పనిచేసే బ్రాహ్మణులకు, పూజారులకు గౌరవం లభిస్తుందన్నారు. ఆలయాల్లో పూజ కోసం దూప, దీప నైవేథ్యం ఖర్చులు చెల్లిస్తున్నారన్నారు. పేద బ్రాహ్మణులను గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత ఇచ్చి ఆదుకున్నారన్నారు.

కామినేని హాస్పిటల్స్ 'డయాబెటిస్ అసెస్‌మెంట్ ప్యాకేజీ'

- ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు



నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశంలో డయాబెటిస్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కామినేని హాస్పిటల్స్ ప్రపంచ మధుమేహ దినోత్సవం రోజున ప్రజల కోసం సమగ్ర మధుమేహ అంచనాను రూపొందించాలని యోచిస్తోంది. కామినేని హాస్పిటల్స్ సమాజ శ్రేయస్సు కోసం కట్టుబడి ఉంది. రూ.3,640 విలువైన డయాబెటిస్ అసెస్‌మెంట్ ప్యాకేజీని నామమాత్రపు ధర రూ.500కే ఈ ప్రత్యేకమైన స్వీట్ ఆఫర్ ప్యాకేజీని ప్రవేశపెడుతుంది. ఈ ప్రత్యేక ప్యాకేజీ నేటి ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య ఎల్బీనగర్‌లోని కామినేని హాస్పిటల్స్‌లో అందుబాటులో ఉంటుంది. ఈ డయాబెటిస్ అసెస్‌మెంట్ ప్యాకేజీలో సీనియర్ వైద్యులతో సంప్రదింపులు, డైటీషియన్ కన్సల్టేషన్, ఆర్‌బీఎస్, హెచ్‌బీఏ1సీ, లిపిడ్ ప్రొఫైల్, ఎత్తు, బరువు, బీపీ, బీఎంఐ కొలతలు వంటి కీలకమైన అంశాలు ఉంటాయి. ఈ సందర్భంగా కామినేని హాస్పిటల్స్ సీనియర్ ఎండోక్రినాలజిస్ట్ డాక్టర్ సందీప్‌రెడ్డి మాట్లాడుతూ "మధుమేహం జీవితాంతం వెంటాడే దీర్ఘవ్యాధి. ఇది ఆహారం ద్వారా అందే శక్తిని ఉపయోగించుకునే శరీర సామర్థ్యాన్ని దెబ్బ తీస్తుంది. దీనిలో టైప్ -1, టైప్ -2, టైప్ -3 డయాబెటిస్ అని మూడు రకాలు ఉన్నాయి. వీటిలో సాధారణ భాషలో షుగర్ వ్యాధికి మారు పేరుగా ఉన్న టైప్ -2 డయాబెటిస్ అత్యధిక సంఖ్యాకుల (95శాతం మంది)ను వేధిస్తున్న వ్యాధి. ఇది ఇపుడు మనదేశంతో సహా ప్రపంచ దేశాల్లో మానవవనరులకు తీరని నష్టం కలిగిస్తూ కుటుంబాలపై తీరని ఆర్థిక భారాన్ని మోపుతున్న ప్రధాన వ్యాధిగా తయారైంది. ప్రపంచ జనాభాలో 8.5 శాతం మంది, మొత్తం 39 కోట్ల మంది మధుమేహ వ్యాధి పీడితులేనని అంచనా. మనదేశానికి వస్తే జనాభాలో 7శాతం, 6.2 కోట్ల మందికి డయాబెటిస్ ఉన్నది. వ్యాధిగ్రస్తుల్లో సగం మందికి అసలు తాము మధుమేహ వ్యాధి పీడితులం అన్న విషయం కూడా తెలియకపోవటం ఈ వ్యాధికి సంబంధించి విషాదకర అంశం. ఏటా 10 లక్షల మంది భారతీయులు ఈ వ్యాధి వల్ల అకాల మరణం పాలవుతున్నారు" అని తెలిపారు. 'మధుమేహం తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు కారణమవుతుందన్నది ఆందోళన కలిగించే విషయం. అయితే నల్లని మబ్బులాగా కమ్ముకువచ్చే ఈ సమస్యకు ఆధునిక వైద్యం పరిష్కారం చూపించి అదుపులో ఉంచగలుగుతుందన్న అంశం ఆ మబ్బుకు వెండి అంచులా కనిపిస్తుంది. డయాబెటిస్‌ను గుర్తించి వెంటనే చికిత్స ప్రారంభించటం ద్వారా వ్యాధి మరింత విస్తరించకుండా అదుపు చేయటమే కాకుండా పూర్తి సాధారణ జీవితం గడపవచ్చు' అని కామినేని ఆస్పత్రిలోని డయాబెటాలజిస్ట్ డాక్టర్ భవాని చెప్పారు. మధుమేహ వ్యాధికి సంబంధించి అత్యధునిక చికిత్సా పద్ధతులు అభివృద్ధి చెందాయని, ఉత్తమ ఫలితాలను ఇవ్వగల మందుల అందుబాటులోకి వచ్చాయని చెబుతూ, వారు ఆ మందులను వాడటం, సూచించిన ఆహార, విహార నియమాలను పాటించటం ద్వారా మధుమేహ వ్యాధి దాడిని ఖచ్చితంగా నియంత్రించవచ్చునని వివరించారు.

అగ్నిప్రమాదానికి ప్రభుత్వమే నైతిక భాధ్యత వహించాలి



- మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షలు చెల్లించాలి
- టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంటు అధ్యక్షులు సాయిబాబా

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌లోని నాంపల్లి బజార్‌ఘాట్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాదానికి ప్రభుత్వమే నైతిక భాధ్యత వహించాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంటు అధ్యక్షులు సాయిబాబా అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ బజార్ ఘాట్‌లోని బహుళ అంతస్థుల భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి ప్రమాదం చోటు చేసుకుందని తెలిపారు. నిలువ ఉంచిన కెమికల్స్‌తోనే మంటలు చెలరేగి తొమ్మిది మంది మృతి చెందగా పులువురు అస్వస్థతకు గుయ్యారని తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ అగ్ని ప్రమాదాలకు నిలయంగా మారిందని, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వలనే హైదరాబాద్‌లో వరుసగా అగ్నిప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆరోపించారు. జనావాసాల్లో కెమికల్ డ్రమ్ములు ఎలా నిలువ చేశారని, మున్సిపల్ అధికారులు ఎలా అనుమతి ఇచ్చారని ప్రశ్నించారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మృతుల కుటంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల పరిహారం చెల్లించాలని, క్షత గాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, ఖర్చులను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంటు ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE CUM VII METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT AT : HAYATHNAGAR
O.S.No. 92 OF 2021

Between:-
Bhavanam Srikanth Reddy, General Power of Attorney Holder Bhavanam Sudhakar Reddy .....Plaintiff

AND

C.James and others .....Defendants

To
1.C.James, S/o.Francis, Aged about 59 years, Occ: Business, R/o.H.No.8-373/18, Sastry Nagar, Erragadda, Hyderabad .....Defendant No.1

Take notice that the above named Plaintiff filed the above Suit against you for Declaration and Declare the Sale deeds as null and void and the said suit is posted to 05-12-2023 for your appearance. Hence you are hereby directed to appear either in person or through an Advocate on the said date i.e. **05-12-2023 AT 10.30 A.M.** before the above Court, failing which the matter will be decided basing on the documents available on record.

(BY ORDER OF COURT)

SD/-
K.RAJA REDDY
A.V.SUJITH KUMAR
ADVOCATES
Counsel for the Plaintiff,
401, Gayatri Towers,
Near Paradise Hotel,
Kothapet, Hyderabad.

గౌరవనీయులైన ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, వికారాబాద్ జిల్లా
I.A.NO. 84 OF 2020
OF
O.S.NO.55 OF 2020

మధ్యన
అవుసలి పాండయ్య ....వాది
మరియు
అవుసలి శ్రీనివాసులు మరియు ఇతరులు ....ప్రతివాదులు

శ్రీయుత
10. బిట్ల సునిల్ తండ్రి బి.నర్సింగ్ రాజ్, వయస్సు : 50 సం॥లు, వృత్తి :వ్యాపారం, ప్లాట్ నెం.27, కృష్ణానగర్ కాలనీ, పికెట్ సికింద్రాబాద్.

పైన తెలిపిన వాది గౌరవనీయ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, వికారాబాద్ కోర్టులో సూట్ ఫర్ పార్టిషన్ మరియు సపరేట్ పొసిషన్ దావా వేసియున్నారు. సర్వే నెం.155, విస్తీర్ణం ఎకరములు 7-23 గుంటలు మరియు సర్వే నెం.156 విస్తీర్ణం ఎకరములు 2-1 గుంటలు, సిద్దులూర్, మునగాల్ గ్రామం, వికారాబాద్ మండలం, వికారాబాద్ జిల్లాలో కలదు. ఇట్టి భూమిపైనా, పైన తెలిపిన వాది దావా వేసియున్నారు. అందులో మిమ్మల్ని ప్రతివాది నెం.10 గా చేర్చియున్నారు. గౌరవనీయ కోర్టు ఆర్డర్ ప్రకారం I.A.NO.84 OF 2020 IN O.S.NO.55 OF 2020లో తమరి హాజరుకై పై తేది : 20-11-2023 నాడు ఉదయం 10.30 గంటలకు గౌరవనీయ కోర్టుయందు స్వయముగా లేదా న్యాయవాది ద్వారా హాజరు కాగలరు. లేదా కోర్టు వారు ఏకపక్ష నిర్ణయము గైకొందురు.

//కోర్టు ఆదేశానుసారము ఈ ప్రకటన జారీ చేయడమైనది//

శ్రీ పి.సంపూర్ణ ఆనంద్
అడ్వకేట్
హౌస్ నెం. 4-2-879/10/1, వికారాబాద్ మున్సిపాలిటీ మరియు టౌన్, వికారాబాద్ జిల్లా
సెల్ : 9440356499

గౌరవనీయులైన ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, వికారాబాద్ జిల్లా
I.A.NO. 84 OF 2020
OF
O.S.NO.55 OF 2020

మధ్యన
అవుసలి పాండయ్య ....వాది
మరియు
అవుసలి శ్రీనివాసులు మరియు ఇతరులు ....ప్రతివాదులు

శ్రీయుత
8. కె. ఇందిరా భర్త : మాధవదారి, తండ్రి : (లేట్) రాజయ్య, వయస్సు : 40 సం॥లు, వృత్తి : గృహిణి, ఇంటి నెం.24/26, RGKకాలనీ, కమేటగూడ, కీసర, రంగారెడ్డి జిల్లా

పైన తెలిపిన వాది గౌరవనీయ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, వికారాబాద్ కోర్టులో సూట్ ఫర్ పార్టిషన్ మరియు సపరేట్ పొసిషన్ దావా వేసియున్నారు. సర్వే నెం.155, విస్తీర్ణం ఎకరములు 7-23 గుంటలు మరియు సర్వే నెం.156 విస్తీర్ణం ఎకరములు 2-1 గుంటలు, సిద్దులూర్, మునగాల్ గ్రామం, వికారాబాద్ మండలం, వికారాబాద్ జిల్లాలో కలదు. ఇట్టి భూమిపైనా, పైన తెలిపిన వాది దావా వేసియున్నారు. అందులో మిమ్మల్ని ప్రతివాది నెం.8గా చేర్చియున్నారు. గౌరవనీయ కోర్టు ఆర్డర్ ప్రకారం I.A.NO.84 OF 2020 IN O.S.NO.55 OF 2020లో తమరి హాజరుకై పై తేది : 20-11-2023 నాడు ఉదయం 10.30 గంటలకు గౌరవనీయ కోర్టుయందు స్వయముగా లేదా న్యాయవాది ద్వారా హాజరు కాగలరు. లేదా కోర్టు వారు ఏకపక్ష నిర్ణయము గైకొందురు.

//కోర్టు ఆదేశానుసారము ఈ ప్రకటన జారీ చేయడమైనది//

శ్రీ పి.సంపూర్ణ ఆనంద్
అడ్వకేట్
హౌస్ నెం. 4-2-879/10/1, వికారాబాద్ మున్సిపాలిటీ మరియు టౌన్, వికారాబాద్ జిల్లా
సెల్ : 9440356499

గౌరవనీయులైన ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, వికారాబాద్ జిల్లా
I.A.NO. 84 OF 2020
OF
O.S.NO.55 OF 2020

మధ్యన
అవుసలి పాండయ్య ....వాది
మరియు
అవుసలి శ్రీనివాసులు మరియు ఇతరులు ....ప్రతివాదులు

శ్రీయుత
5. అవసలి రాములమ్మ భర్త : బద్రయ్యదారి, వయస్సు 38 సం॥లు, వృత్తి : గృహిణి, ఇంటి నెం.1, నియర్ బొరబండ బస్‌స్టాప్, హైదరాబాద్ - 500018.

పైన తెలిపిన వాది గౌరవనీయ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, వికారాబాద్ కోర్టులో సూట్ ఫర్ పార్టిషన్ మరియు సపరేట్ పొసిషన్ దావా వేసియున్నారు. సర్వే నెం.155, విస్తీర్ణం ఎకరములు 7-23 గుంటలు మరియు సర్వే నెం.156 విస్తీర్ణం ఎకరములు 2-1 గుంటలు, సిద్దులూర్, మునగాల్ గ్రామం, వికారాబాద్ మండలం, వికారాబాద్ జిల్లాలో కలదు. ఇట్టి భూమిపైనా, పైన తెలిపిన వాది దావా వేసియున్నారు. అందులో మిమ్మల్ని ప్రతివాది నెం.5గా చేర్చియున్నారు. గౌరవనీయ కోర్టు ఆర్డర్ ప్రకారం I.A.NO.84 OF 2020 IN O.S.NO.55 OF 2020లో తమరి హాజరుకై పై తేది : 20-11-2023 నాడు ఉదయం 10.30 గంటలకు గౌరవనీయ కోర్టుయందు స్వయముగా లేదా న్యాయవాది ద్వారా హాజరు కాగలరు. లేదా కోర్టు వారు ఏకపక్ష నిర్ణయము గైకొందురు.

//కోర్టు ఆదేశానుసారము ఈ ప్రకటన జారీ చేయడమైనది//

శ్రీ పి.సంపూర్ణ ఆనంద్
అడ్వకేట్
హౌస్ నెం. 4-2-879/10/1, వికారాబాద్ మున్సిపాలిటీ మరియు టౌన్, వికారాబాద్ జిల్లా
సెల్ : 9440356499

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కొలన్ హనుమంత్ రెడ్డి



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్‌కు చెందిన నగేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని వారు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వారు హన్మంత్ రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న, మురళి, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉల్లాసంగా దీపావళి వేడుకలు.



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో చిన్నారులు పెద్దలు మహిళలు అట్టహాసంగా దీపాలు వేడుకలు నిర్వహించారు. మహిళలు సాయంత్ర కాలంలో దీపాలు ఏర్పాటు చేయడంతో గృహాలన్నీ దీప జ్యోతులతో కోలాహలంగా వెలుగుమయంగా మారింది. ఈ వేడుకల్లో భాగంగా చిన్నారి జెస్సికా కాకర పుల్లలను కాలుస్తున్న దృశ్యం అబ్బురపరిచింది.



ప్రచారంలో భాగంగా పాదయాత్రలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పి విజయ రెడ్డి చాయ్ తాగన్న అంటూ ప్రచారం చేశారు. నవతెలంగాణ-బంజారాహిల్స్



లోర్వెన్ గ్రూప్ చైర్మెన్ రాము మదుపాడు టీటీడీ జూబ్లీహిల్స్, హిమాయత్‌నగర్, కరీంనగర్ ఆలయాలకు స్థానిక కమిటీ సభ్యులుగా సోమవారం నియమితుల య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృతజ్ఞతలు తెలుపుతూ ఏపీ సీఎం వైఎస్ జగన్,చైర్మెన్ బి కరుణాకర్ రెడ్డి, ఈఓ ఎవీ ధర్మారెడ్డిలకు మద్దతు తెలిపారు.

టీటీడీ లోకల్ కమిటీ మెంబర్‌గా నియమితులైన రాములు మడుపడుగను హెూలిస్టిక్ కార్పొరేట్ అడ్వైజర్స్ వ్యవస్థాపకులు సీఎ రాజేష్ దొంకేశ్వర్ అభినందించారు.
నవతెలంగాణ-బంజారాహిల్స్

కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష

● బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితా



నవ తెలంగాణ-చైతన్య పురి

కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని విద్యా శాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రా రెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్ పరిధిలోని హరిపురి కాలనీలో మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రీన్ టవర్స్ అపార్ట్‌మెంట్స్ వాసుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజర య్యారు. మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో గ్రేటర్ హైదరాబాద్ నగరం విశ్వ నగరంగా మారుతుందన్నారు.9 ఏళ్ల కిందట ఎల్ బి నగర్ ప్రాంతం ఎట్లుండెనో, ఇప్పుడు ఎలా మారిందో చూస్తేనే నగర అభివృద్ధి తెలుస్తుందన్నారు. అండర్ పాస్‌లు,ఫ్లై ఓవర్ లు, వ్యూహాత్మక రోడ్ల అభివృద్ధి తదితర కార్యక్రమాలతో రానున్న కాలంలో పెరగనున్న జనాభా అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేపట్టడం జరుగుతుందన్నారు. మెట్రో విస్తరణతో అభివృద్ధి శరవేగంగా జరగనుందని, శివారు ప్రాంతాలకు రవాణా సౌకర్యాలు మరింతగా మెరుగు పడతాయన్నారు. ఒక ప్రత్యేక విజన్‌తో గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు శివారు మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల అభివృద్ధికి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, రానున్న 50 ఏళ్ల కాలానికి,పెరిగే జనాభాను దృష్టిలో పెట్టుకొని ప్రణాళిక బద్దంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. పనిచేసి మీ ముందుకు వచ్చాను. ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయనంద్ గుప్తా , ఆయాచితం శ్రీధర్, నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, రామాచారి, శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు ఊర్మిళ రెడ్డి, శేఖర్,గ్రీన్ టవర్స్ అసోసియేషన్ వాసులు ప్రవీణ, అరుణ, వెంకట్ రెడ్డి, వేణు, వినోద్, లక్ష్మీ, పటేల్ నిఖిల్ రెడ్డి, మధు, రాములు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమం..
కాలనీల అభివృద్ధికి పట్టం కట్టాలి..

నవతెలంగాణ-మీర్‌పేట్

ప్రజల సంక్షేమం కాలనీల అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టాలని విద్యాశాఖ మంత్రి బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం మీర్ పేట్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ హనుమాన్ నగర్, 4వ డివిజన్ వెంకటగిరి కాలనీల లో ఎన్నికల ప్రచారంలో మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి ఆయా కాలనీల్లో పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కాలనీల సంక్షే మానికి కృషి చేసానని అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. ఎల్లప్పు డూ మీ మధ్యలోనే ఉంటానని, అందరి ఆశీర్వాదాలు కావాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 400 కే గ్యాస్ అందిస్తారన్నారు. రూ.2 వేలు ఉన్న ఆసరా పెన్షన్లు రూ.5 వేలు, రూ.4 వేలు ఉన్న వికలాంగుల పెన్షన్ రూ.6 వేల వరకు పెంచబోతున్నట్లు తెలిపారు. మహిళలకు ప్రతి నెల సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా రూ.3 వేలు అందిస్తా మని, రైతు భీమా లాగా 93 లక్షల తెల్ల రేషన్ కార్డు దారులకు భీమా సౌకర్యం కలిస్తామన్నారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్ పేట్, మీర్ పేట్, తుక్కుగూడ, జల్ పల్లి జంట కార్పొరేషన్లు జంట మునిసి పాలిటీలలో రూ.832 కోట్ల రూపాయల భారీ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. నాలాల అభివృద్ధికి రూ.110 కోట్లతో మహేశ్వరం నియోజకవర్గంలో పనులు జరుగుతున్నాయన్నారు. 16వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి సబితా ఇంద్రారెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని సాయి సామ్రాట్ నగర్ కాలనీ, విజయపురి కాలనీ, ఓల్డ్ పాష్ కాలనీ, శ్రీ సాయి కృపా కాలనీల్లో ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ సిద్దాల పద్మ అంజయ్య, కార్పొరేట ర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



17 క్వింటాళ్ల బెల్లం స్వాధీనం



నవతెలంగాణ-సంతోష్ నగర్

సైదాబాద్ సింగరేణి కాలనీలో అక్రమంగా బెల్లం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి రూ. 3లక్షల విలువైన 17 క్వింటాళ్ల బెల్లంను ఎక్సైజ్, ప్రొహిబిషన్ మలక్ పేట్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎక్సైజ్, ప్రొహిబిషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జె. గోపాల్ మలక్ పేట్ ఎక్సైజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. హైదరాబాద్ ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ డిప్యూటీ కమిషనర్ కేఏబీ శర్మ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ పవన్ కుమార్ అదేశాల మేరకు చంపాపేట సింగిరేణికాలనీ భానునగర్ కాలనీలో లైసెన్స్ లేకుండా అక్రమంగా బెల్లం విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి వెళ్లి స్థానికంగా కిరాణా షాపులో సోదాలు జరిపామని తెలిపారు. కిరాణా షాపు యజమాని రమేశ్ తన ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 9 క్వింటాళ్ల తెల్ల బెల్లం, 8 క్వింటాళ్ల పట్టిక బెల్లంను స్వాధీనం చేసుకున్నారు. అనుమతి లేకుండా అక్రమంగా కిరాణా షాపులో బెల్లం విక్రయిస్తున్న రమేష్‌ను అరెస్ట్ చేశామన్నారు. స్వాధీనం చేసుకున్న బెల్లం విలువ సుమారు మూడు లక్షల రూపాయలు వరకు ఉంటుందని ఎక్సైజ్, ప్రొహిబిషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గోపాల్ తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తర్వాత 22 కేసుల్లో 9 మందిని అరెస్ట్ చేసి, 35 మందిరి బైండోవర్ చేశామని తెలిపారు. అదే విధంగా 56 లీటర్ల లిక్కర్, 69 లీటర్ల బీరు, 754 లీటర్ల కల్లు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

అధికారులు ఎన్నికల నిబంధనలు పాటించాలి



నవతెలంగాణ-ఎల్‌బినగర్ :

తెలంగాణ శాసనసభ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో సోమవారం ఎన్నికల పరిశీలకుడు ఐఏ ఎస్ అధికారి శ్రీ రామ్‌కుమార్ సథురప్పన్, ఎల్‌బినగర్ నియోజకవర్గం ఎన్నికల నామినేషన్, ఎన్నికల ప్రచారం, ఎన్నికల నిర్వహణపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎల్‌బినగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల ప్రక్రియ సందర్భంగా ఎల్‌బి నగర్ అసెంబ్లీ నియోజక వర్గం కార్యాలయంను సందర్శించినారు. ఈ సందర్భంగా శ్రీ రామ్ కుమార్ సథురప్పన్ ఐఏఎస్ నామినేషన్ల స్క్రూటినీ గురించి, ఇతర ఎన్నికల అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. అధికారులు ఎన్నికల నిబంధనలు పాటించాలన్నారు. అభ్యర్థులు విచ్చల విడిగా డబ్బులు ఖర్చు చేస్తూ ఎన్నికల ప్రచారం చేస్తే అలాంటి ఖర్చులను అంచనా వేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎల్‌బినగర్ రిటర్నింగ్ అధికారి ఎస్ పంకజ, ఈఆర్ఓ రవీందర్ కుమార్, నామినేషన్లు సమర్పించిన అభ్యర్థులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

6గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేస్తాం



నవతెలంగాణ-మీర్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చనగారి లక్ష్మారెడ్డి(కెఎల్ఆర్) సతీమణి కిచ్చనగారి విజయలక్ష్మి మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో జనప్రియ మహానగర్, హుడా కాలనీలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేసామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సామిడి గోపాల్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

75 మోడల్ పోలింగ్ కేంద్రాలు

జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో 30న జరిగే పోలింగ్ కోసం పోలింగ్ సిబ్బందికి నియోజకవర్గాల కేటాయింపు రెండో దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూరిచేసినట్టు సోమవారం జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. ఎన్నికల పరిశీలకుల సమక్షంలో జిల్లాలో 15 నియోజకవర్గాలలో అవసరమైన పోలింగ్ అధికారులను, సిబ్బందిని కేటాయించామన్నారు. హైదరాబాద్ జిల్లా 15 నియోజకవర్గాల్లో ప్రత్యేకంగా మహిళా నిర్వహణలో 75 పోలింగ్ స్టేషన్లు, 15 పి.డబ్ల్యూ.డి చొప్పున మరొక 15 యూత్ మేనేజ్మెంట్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటుతో పాటు 75 మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎన్నికల అధికారి వివరించారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గాలకు ఎన్నికల సిబ్బంది రెండో దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సాధారణ పరిశీలకులు యతీంద్ర ప్రసాద్, సమీర్ వర్మ, కవిత రాము, గాయత్రి కృష్ణ, దీపాంకర్ సిన్హా హైదరాబాద్ జిల్లా కలెక్టర్, డిప్యూటీ డీఈఓ అనుదీప్ దురిశెట్టి, అడిషనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, స్నేహ శబరీష్ తదితరులు పాల్గొన్నారు.



దేవీ రెడ్డి సుధీర్‌రెడ్డిని అధిక మెజార్జీతో గెలిపించాలి

నవతెలంగాణ-హస్తినాపురం

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవి రెడ్డి సుధీర్ రెడ్డి నీ అధిక మెజారిటీ తో గెలిపించాలని హస్తినాపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ రమావత్ పద్మ శ్రీనివాస్ నాయక్ విన్నూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టారు. నిరక్షరాస్యులకు బీఅర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల పట్ల అవగాహన కల్పిస్తూ వారికి చేరువయ్యేలా కారు గుర్తును ప్రజల్లోకి తీసుకెళ్లాలా స్థానిక నాయకులతో కలిసి ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పద్మ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. వారితో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రఘుమా రెడ్డి తదితరులు ఉన్నారు.

సబితమ్మ గెలుపు నల్లేరుపై నడకే..



నవతెలంగాణ-బడంగ్ పేట్

రంగనాయకుల కాలనీలో మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారాన్ని 12వ డివిజన్ కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మామిడిపల్లి రంగ నాయకుల కాలనీలో కాలనీ వాసులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సబితమ్మ గెలుపు నల్లేరుపై నడకేనని మంత్రి సబితా ఇంద్రారెడ్డి కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలంగాణ ఉద్యమ నాయ కులు గోవిందు భాస్కర్, 12వ డివిజన్ అధ్యక్షులు గాయాల శ్రీరామ్, మైనారిటీ అధ్యక్షులు ఖాజా, కార్మిక విభాగం అధ్యక్షులు చంద్రశేఖర్ ,12వ డివిజన్ యూత్ అధ్యక్షులు ఓర్సు శ్రీను నాయకులు లింగం. శ్రీకాంత్, అనిల్,మహేష్, అనిల్, విజయ్, 12వ డివిజన్ సోషల్ మీడియా కన్వీనర్ గోవిందు శివ కుమార్,పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం గడ్డ.. సబితమ్మ అడ్డ..,
బీఆర్ఎస్ విజయం ఖాయం

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పి.సబితా ఇంద్రారెడ్డి విజయం సాధించటం ఖాయమని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి ధీమా వ్యక్తంచేశారు. ఆదివారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్ గూడ 26వ డివిజన్ గడ్డం ఎంక్లెవ్ ఫేస్ ఆన్, ఫేస్ టు, ఫేస్ త్రి, అరవింద్ నగర్, మారుతి నగర్ కాలనీలలో రామిడి రాంరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్క ఓటరు మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డికి కారు గుర్తుకు ఓటేయమని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీలకు సంబంధించినటువంటి ప్రతి ఒక్కరు పాల్గొనడం జరిగింది కాలనీలకు సంబంధించిన అధ్యక్షులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అభిషేక్ రెడ్డికి కాలనీవాసుల సత్కారం



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 27వ, 28వ డివిజన్‌లో దీపావళి పండుగను పురస్కరించుకుని కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న నాయకుడు, ఎంఎన్‌సీ కోఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి కి సోమవారం చిరు సత్కారం చేశారు. దీపావళి పండుగను సందర్భంగా కాలనీవాసులు అందరూ కలిసి ఒకే చోటికి చేరుకొని ఈ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. అనంతరం ఆయనకు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ భగవంతుడు ప్రజలందరకు ఆనందమైన జీవితాన్ని ఇవ్వాలని కోరుకున్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడేది కాంగ్రెస్



- సొంటిరెడ్డి పున్నారెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్రంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయనను కలిశారు. కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటామని భాగ్య నగరం వెలమ సంఘం కుత్బుల్లాపూర్ ముఖ్య నాయకులు ఎంద్రాపు వేణు గోపాల్, కిరణ్ నాయుడు, రామారావు, రామకృష్ణలు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి కోలన్ హనుమంత్ రెడ్డిని చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం సొంటిరెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ అవినీతి అరాచకాలతో రాష్ట్రాన్ని పాలించిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ప్రజలు అందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

ధన్వంతరి అనుభవ వైద్యుల సంక్షేమానికి కృషి



- కార్పొరేటర్ కొలుకుల జగన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని ధన్వంతరి అనుభవ వైద్యుల సంక్షేమానికి కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. జగద్గిరిగుట్ట ధన్వంతరి అనుభవ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ సమీపంలో గల సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై వైద్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతంలో కేటాయించిన స్థలంలో భవనాన్ని నిర్మించాలని వైద్యుల బృందం కార్పొరేటర్ జగన్‌ను కోరారు. స్పందించిన ఆయన ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుల దృష్టికి తీసుకువెళ్లి సంఘ భవన నిర్మాణ ఏర్పాట్లకు తనవంతు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కల్పిస్తుందని తెలిపారు. ధన్వంతరి అనుభవ వైద్యులకు అండగా ఉండే బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే వివేకానంద్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఏకగ్రీవ తీర్మానం ఆయన సమక్షంలో చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు డాక్టర్.వంగరి విష్ణు, ప్రధాన కార్యదర్శి డాక్టర్.కొమ్ము రాము, కోశాధికారి డాక్టర్.ఉప్పల రవికుమార్, వైద్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా దీపావళి వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

దీపావళి వేడుకల్లో భాగంగా సోమవారం రాత్రి రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి గిరినగర్‌లో పటాసులు కాల్చుతున్న ఓ కుటుంబ సభ్యులు.

అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం

- కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



నవతెలంగాణ-బాలానగర్

తెలంగాణ అసెంబ్లీకి ఈనెల 30న ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మూసాపేట ఫతేనగర్ డివిజన్ పరిధిలో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. కూకట్‌పల్లి బీఆర్ఎస్ అభ్యర్థిగా మూడోసారి బరిలోకి దిగిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గెలుపు కోసం ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ సతీష్ గౌడ్‌తో కలసి డివిజన్ పరిధిలో సోమవారం శివశంకర్ నగర్‌లో ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. ప్రచారంలో భాగంగా కార్పొరేటర్ డివిజన్ నాయకులతో, స్థానిక కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ స్థానికులను ఆప్యాయంగా పలకరించి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయవలసిందిగా అభ్యర్థించారు. ప్రచారంలో కృష్ణారావు పాల్గొని కాంగ్రెస్, బీజేపీ పార్టీల మోసపూరిత వాగ్దానాలను నమ్మవద్దని, అలాగే కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను మించి బీఆర్ఎస్ మేనిఫెస్టో ఉందని ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు. ప్రచారంలో భాగంగా ప్రజల్లోకి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను పూర్తిగా తీసుకెళ్లి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ అధ్యక్షుడు కంచి బిక్షపతి, ఫతే నగర్ డివిజన్ జనరల్ సెక్రెటరీ సుదర్శన్ రెడ్డి, బస్వరాజు, సాయినాథ్ గౌడ్, బాలకృష్ణ, అశోక్, శ్రీను, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నేరవేరుస్తాను



- జనసేన అభ్యర్థి మమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ డివిజన్‌లో, బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్‌ను బలపరుస్తూ, బీఆర్ఎస్ పార్టీ నుండి శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో, జనసేన పార్టీలో చేరిన 150 మంది చేరారు. ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు టీడీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, 26 కులాలను బీసీలో కలిపేందుకు హామీ ఇచ్చారని, కానీ ఆ హామీ ఇప్పటివరకు నెరవేరలేదని అన్నారు. కూకట్పల్లి ప్రజలు బీజేపీ జనసేన ఉమ్మడి అభ్యర్థి గా తనను గెలిపిస్తే 26కులాలను, బీసీ లో కలపడం తోపాటు తాను ప్రజలకిచ్చే హామీలన్నీ నేరవేరుస్తామని తెలిపారు. కాబట్టి ప్రజలు గాజు గ్లాసు గుర్తుకు ఓటేసి నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కొడిచెర్ల మాహేందర్, శైలేష్ కుమార్, యంజాల పద్మయ్య, శ్రీకర్ రావు, మనోహర్, నాగేంద్ర, తుమ్మల మోహన్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపించాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ తిరిగి ముఖ్యమంత్రి కేసీఆర్, తనను అదరించి భారీ మేజార్టీతో గెలిపించాలని కూకట్‌పల్లి బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం కేపీహెచ్‌బీకి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు బైరెడ్డి రాధిక రెడ్డి 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలను కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా కానీ పనులు నేడు ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసి చూపించారన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్ బాబురావు, కేపీ హెచ్‌బీ నాయకురాలు జ్యోతిరావు, తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్‌లో కారు టైర్లు పంచర్ అవ్వడం ఖాయం



- బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్
- బీజేపీలో చేరిన వెంకట్రామిరెడ్డి నగర్ యువకులు..

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో కారు టైర్లు పంక్చర్ అవడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే, కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. సోమవారం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని, వెంకట్రామిరెడ్డి నగర్‌కి చెందిన బీజేపీ నాయకులు సాయి గౌడ్, ఓం ప్రకాష్, వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, రఘుల ఆధ్వర్యంలో సుమారు 50 మంది యువకులు గాజుల రామారంలోని బీజేపీ కార్యాలయంలో ఆయన సమక్షంలో బీజేపీలో చేరగా వారికి ఆయన కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కుత్బుల్లాపూర్ అభివృద్ధి కూన శ్రీశైలం గౌడ్‌తోనే సాధ్యమని భావించి బీజేపీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా కూన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్‌లో బీజేపీ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు నిద్ర పట్టడం లేదని ఆయా పార్టీల నేతలకు రైళ్ళు పరిగెడుతున్నాయన్నారు. కుత్బుల్లాపూర్ ప్రజలంతా బీజేపీ వైపే ఉన్నారని, కుత్బుల్లాపూర్‌లో ఈసారి కమలం జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో అచ్యుత్, నాగ, గోపి, అరవింద్, నరసింహులు, శివ, సాయి, శివ, వెంకట్ తదితరులు ఉన్నారు.

నామినేషన్ల తిరస్కరణ

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 32 మంది నామినేషన్ పత్రం వేయడం జరిగింది. నామినేషన్ల పరిశీలన అనంతరం వాటిలో 10 మంది నామినేషన్ పత్రం తిరస్కరించినట్టు కుత్బుల్లాపూర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పులి సైదులు తెలిపారు. తిరస్కరించబడిన వారిలో 1. కూన దినేష్ కుమార్ గౌడ్ 2. నీరజ కొలన్ 3. రాసూరి చంద్ర శేఖర్ 4. కత్రం మంజులత 5. వి.కిరణ్ కుమార్ 6. మహ్మద్ అజర్ 7. మురారికర్ లక్ష్మణ్ రావు 8.వూరకొండ నరసింహులు 9. మహ్మద్ ఆసిఫ్ 10. ఠాకూర్ జ్యోతి బోనియా

కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల సమస్యలన్నింటికీ పరిష్కారం



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ, గండి మైసమ్మ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కుత్బుల్లాపూర్ పాన్ అసోసియేషన్ ఓనర్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని వారు ఎదుర్కొంటున్న నీరు , స్మశానవాటిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారు హన్మంత్ రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పాన్ షాప్ ఓనర్స్ తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటు వేయండి : కృష్ణరావు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కారు గుర్తుకు ఓటు వేసి తనకు అఖండ మెజారిటీ ఇవ్వాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం కేపీహెచ్‌బీ డివిజన్‌లోని 5వ ఫేస్ కాలనీలో వివిధ అసోసియేషన్ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కేపీహెచ్‌బీ డివిజన్ ఏ విధంగా అభివృద్ధి చెందిందో వివరించారు. ఈ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొన్న డ్రయినేజీ సమస్యను శాశ్వత పరిష్కారానికి కృషి చేశామని భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బంది లేకుండా ఒక ప్రణాళిక బద్ధంగా డ్రయినేజీ వ్యవస్థను మెరుగుపరిచామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ ముందు చూపు వల్లే ప్రజలకు నీటి సమస్యలు లేకుండా ఎక్కడికక్కడ లక్షల గ్యాలన్ల తో రిజర్వాయర్లు నిర్మించి మౌలిక సదుపాయాలైన పార్కులు, రోడ్డు వంటివి ప్రజలకు చేసి చూపించామన్నారు. మళ్లీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మరో ఛాన్స్ ఇస్తే..మీ సేవకుడిగా పని చేస్తా

- మైనంపల్లి హన్మంతరావు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఈ ఐదేండ్లు తన హయాంలో మల్కాజిగిరి నియోజకవర్గాన్ని నా శక్తి మేర అభివృద్ధి చేశానని మల్కాజిగిరి ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావు అన్నారు. సోమవారం అల్వాల్, నేరేడ్‌మెట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో తాను, ప్రమాదానికి గురైనా అభివృద్ధి చేసి చూపించానని చెప్పారు. నా కాలు లిఫ్ట్‌లో పడి ఫ్రాక్చర్ కావ డంతో మల్కాజిగిరి అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ముఖ్యమని భావించి, వీల్ చైర్ పై వచ్చి అభివృద్ధి పనులు చేపట్టానని చెప్పారు. ఎప్పటికప్పుడు నియో జకవర్గంలో పర్యటనలు చేసి అభివృద్ధి చేశానని తెలిపారు. నేను చేసిన అభివృద్ధి చూసి చేతి గుర్తుకు ఓటు వేసి తనను మరో మారు గెలిపించాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. ప్రధానంగా ఆనంద్ బాగ్ ఆర్ యు బీ నిర్మాణం, మౌలాలి కమాన్ రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసి ఆర్టీసీ బస్ సర్వీసులు పునరుద్ధరణకు కృషి చేశానని తెలిపారు. గతంలో కొన్ని ఏండ్లుగా మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నా తీరని ఆ సమస్యలన్నీ నేను పరిష్కారం చేశానని చెప్పారు. మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజల ఆదరణ, ఆ దేవుని దీవెనలతో, తాను మరో మారు గెలిచి తీరుతానన్నారు. తనలా సేవలు చేసే నాయకుడు మల్కాజిగిరి నియోజకవ ర్గానికి దొరకటం మీ అందరి అదృష్టమన్నారు. మల్కాజిగిరి ప్రజలు ఆలోచించి 'చేతి'గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని మైనంపల్లి హన్మంతరావు కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ పథకాలకు ఆకర్షితులై, కాంగ్రెస్ పార్టీతోనే విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని, మంచి వ్యక్తి, సేవా గుణం గల నేత జగదీశ్వర్ గౌడ్ గెలుపుకు కృషి చేయాలని వివేకానంద నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని కార్యకర్తలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ...ఎమ్మెల్యేగా నేను గెలిచిన మొదటి రోజు నుండి మీ సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని జగదీశ్వర్ గౌడ్ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ 6 గ్యారంటీ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని విధాలుగా ప్రజలకు మేలు జరుగుతుందని నవంబర్ 30 తారీఖు రోజు హస్తం గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంటెస్టెడ్ కార్పొరేటర్ బషిపాక నాగమణి యాదగిరి ఆధ్వర్యంలో, బీఆర్ఎస్ నాయకురాలు భారతమ్మ శివరాత్రి, రవికుమార్ కృష్ణ స్వామి తదితరులు శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కల్పన ఏకాంత్ గౌడ్, చిరుమర్తి రాజు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు, కచ్చి గల్లా రమేష్, పరశురాములు, ముకయ్య నాగుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించాలి



- కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించాలని హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. సోమవారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటీ హిల్స్ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభ్యర్థి అరెకపూడి గాంధీని గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరెకపూడి గాంధీని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. హైదర్ నగర్ డివిజన్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేవిధంగా కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు ,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు, పార్టీ కుటుంబ సభ్యులు సోమవారం శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా వివిధ శుభకార్యాలకు ఆహ్వానిస్తూ... ఎమ్మెల్సీకి ఆహ్వాన పత్రికలు అందజేశారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పేదల కోసం కేసీఆర్ పథకాలు అమలు



- కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రతి ఒక్క పథకాలు పేద ప్రజల శ్రేయస్సు కొరకు ఎంతగానో ఉపయోగపడతాయని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ అన్నారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు మద్దతుగా సోమవారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మావతి నగర్‌లో కార్పొరేటర్ ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వంట గ్యాస్ రూ. 400, వృద్ధులకు పెన్షన్స్ రూ. 5016 లకు పెంచుతున్నట్టు, అలాగే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, పేదింటి ఆడపిల్లలకి ఎంతగానో ఉపయోగకరమైనటువంటి పథకాలు మరెన్నో సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం అన్నారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు ని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొలన్‌ను గెలిపించుకుందాం



- కె.యం. ప్రతాప్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వెలమ సంఘం నేతలు మాణిక్య నగర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, పెద్దల కె.యం.ప్రతాప్‌ని కలిసి కాంగ్రెస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతును తెలిపి, దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ నియోజకవర్గంలో వెలమ సోదరులందరినీ ఏకం చేసి, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కొలను హన్మంత్ రెడ్డిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణం నాయుడు, రామకృష్ణ, నాగార్జున రావు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
మంగళవారం | నవంబర్ 14, 2023 | www.navatelangana.com

బ్రాహ్మణుల మద్దతు బీఆర్ఎస్‌కే

రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఆయాచితం శ్రీధర్



నవతెలంగాణ-చైతన్యపురి

బ్రాహ్మణుల సంక్షేమానికి సీఎం కేసీఆర్, మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎంతో కృషి చేసారని రాబోయే ఎన్నికల్లో బ్రాహ్మణులంతా బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నారని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఆయాచితం శ్రీధర్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం పార్టీ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ ఆధ్వర్యంలో మహేశ్వర నియోజకవర్గ బ్రాహ్మణ సంఘాల ఐక్యవేదిక సమావేశం నిర్వహించారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి బడంగ్ పేట్‌లో బ్రాహ్మణుల భవనం కోసం 1100 గజాల స్థలం కేటాయించడంతో పాటు ఎమ్మెల్సీ సురభి వాణిదేవి సహకారంతో భవన నిర్మాణం కోసం రూ .20 లక్షల ఆర్థిక సహకారాలు కూడా అందజేశారన్నారు. 18న బడంగ్ పేట్‌లోని పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్‌లో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నామని ఆ సమావేశానికి పెద్ద ఎత్తున బ్రాహ్మణులంతా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ బ్రాహ్మణ సం ఘాల ఐక్య వేదిక అధ్యక్షులు మంగు రాఘవరావు, ప్రమోద్ కొటర్, యాదగిరిరావు, నారాయణ రావు, మూర్తి, రామా రావు, మంత్రి రవీందర్ రావు, శ్యాంసుందర్ రావు, శ్రీమన్నారాయణ, అనురాధ, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీకి పంపిస్తే సమస్యలు పరిష్కరిస్తా..

- జోరు పెంచిన ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కి
- పలు ప్రాంతాల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్



నవతెలంగాణ-సంతోష్ నగర్

అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ పర్వంపూర్తి కావడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ తన ప్రచార జోరును పెంచారు. ఎల్‌బి నగర్ నియోజకవర్గం చంపాపేట్, కర్మన్ ఘాట్ పలు ప్రాంతాల్లో చేపట్టిన ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీక్ ఆకర్షితులై మధుయాష్కీ సమక్షంలో అనేకమంది కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్నారు. బి. గోపాల్ ముదిరాజ్ గౌడ్, రామచందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముదిరాజ్ గౌడ్ సంఘం సమావేశంలో ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీ హాజరై వారు ఎదుర్కొంటున్న సమస్యలను రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దాంతో మధుయాష్కీకి ముదిరాజ్ ను సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేశారు. వారు ప్రముఖంగా ఎదుర్కొంటున్న నీరు, విద్యుత్తు సమస్యలను శ్రద్ధగా విని పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందుకు ఆయా కాలనీవాసులు తమ సంపూర్ణ మద్దతు తెలియజేసి మధుయాష్కీని అత్యధిక మెజారిటీ గెలిపిస్తామని వాగ్దానం చేశారు. నియోజకవర్గం చంపాపేట్ పరిధిలోని ప్రచారంలో భాగంగా హస్తం గుర్తుకే ఓటు వేయాలని బి గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అత్యధిక మెజార్టీతో మధుయాస్కిని గెలిపించాలని ఓటర్లకు అభ్యర్థించారు. దీపావళి పండుగ సందర్భంగా ఎల్బీనగర్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని గోపాల్ ముదిరాజ్ కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

దళితులకు అండగా ఉండేది బీజేపీనే



నవతెలంగాణ-బడంగ్ పేట్

బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో దళితులకు తీవ్ర అన్యాయం, దళిత సీఎం, మూడెకరాల భూమి, దళిత బంధు ఇవ్వటంలో సీఎం కేసీఆర్ విఫలమైయ్యారని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. సీఎం కేసీఆర్ పేద దళితులకు తీవ్ర అన్యాయం చేశారని గత ఎన్నికల సమయంలో దళితుని సీఎం చేస్తానని, దళితులకు మూడు ఎకరాల భూమిని, దళిత బంధు ఇస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనట్లు తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైయ్యారన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల నుంచి వెంకటేశ్వర భజన మండలి, గంగపుత్ర యూత్ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్ గ్రామంలోని బీజేపీ కార్యాలయంలో అందెల శ్రీరాములు సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా శ్రీరాము లు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు కమిటీ వేస్తామని స్వయంగా ప్రధాని నరేంద్రమోడీ చెప్పారని గుర్తుచేశారు. మహేశ్వరం నియోజకవర్గంలో దళితబంధు, మూడేకరాలు ఎంతమందికి ఇచ్చారో ఏం అభివృద్ధి పేరుమీద కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌కు వెళ్లారో మంత్రి సబితా ఇంద్రారెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. దళితజాతికి మేలు చేసేది, అభివృద్ధి చేసేది కేవలం భారతీయ జనతాపార్టీనేనన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ కాంటేకార్ మధుమోహన్, ఎరుకల శివకుమార్, రాగమోని మౌనిక మహేందర్, తలారి శ్రీనివాస్, వెంకటాచారి, ఉప్పునూతల యాదగిరి, ఏడ్ల శ్రీనివాస్, నూతనంగా పార్టీలో చేరిన గాజుల కుమార్, బోదె శ్రీనివాస్, బి కృష్ణ, శ్రీనివాస్, సురేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులున్నారు.

మధుయాష్కీ గెలుపునకు సహకరించండి



నవతెలంగాణ-హస్తినాపురం

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ ను అధిక మెజారిటీ తో గెలిపించాలని హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దెంది శశిధర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలు ఎక్కడికెళ్లినా బ్రహ్మరథం పడుతున్నారనీ, డివిజన్ లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న పాదయాత్రకి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని రానున్న ఎన్నికల్లో మధుయాష్కీ గౌడ్ గెలుపు ఖాయం అయ్యేలా ప్రచార హోరు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, హస్తినాపురం డివిజన్ లో అధికంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబడి రాజన్న రాజ్యం రావాలని కోరుకుంటున్నానని శశిధర్ ధీమా వ్యక్తంచేశారు.

బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వండి

డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల



నవతెలంగాణ-హాయత్ నగర్

ఎల్‌బి నగర్ లో మొత్తం బీజేపీ కార్పొరేటర్లు గెలిచారని, ఈనెల 30న జరిగే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని మన్సూరబాద్ కార్పొరేటర్ జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సోమవారం భవన నిర్మాణ కార్మికులతో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎల్బీనగర్ అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ పార్టీకి ఓటు వేసి ఆశీర్వదిస్తే మీ రుణం తీర్చుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ వ్యక్తి రెండు సార్లు ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ వ్యక్తి రెండు సార్లు పార్లమెంట్ సభ్యునిగా ఆ ఇద్దరూ వ్యక్తులు అన్ని విధాల అధికారాలు అను భవించారని గత 15 సంవత్సరాలు పైగా ఎటువంటి అధికారం లేకున్న ప్రజా సేవలోనే ఉన్నానని ఒక్క సారి బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించండి మీకు ఐదేళ్ళ కాలం పాటు కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు.

మలక్‌పేట్ నియోజకవర్గంలో బీజేపీ ప్రచారం



నవతెలంగాణ-సంతోష్ నగర్

బడుగు బలహీన అన్ని వర్గాల అభివృద్ధి భారత ప్రధాని మోడీతోనే సాధ్యమని మలక్ పేట్ భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంరెడ్డి సురేందర్ రెడ్డి అన్నారు. మలక్ పేట నియోజకవర్గంలో బీజేపీ గెలుపుతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని అ పార్టీ అభ్యర్థి సంరెడ్డి సురేందర్ రెడ్డి తెలిపారు. సైదాబాద్ డివిజన్ అస్మాన్ ఘడ్‌భూలక్ష్మి నగర్ కరణ్ బాగ్ లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బిజెపికి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా సంరెడ్డి మాట్లాడుతూ ఎంఐఎం ఎమ్మెల్యే నియోజకవర్గంలో తనకు అనుకూల ప్రాంతాల్లో మాత్రమే అభివృద్ధి చేస్తున్నారని ఆరోపించారు. గత 15 ఏళ్ళుగా నియోజకవర్గంలో సమస్యలు పేరుకు పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ఈ సారి మలక్ పేట కాషాయ జెండా విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌బీనగర్ ప్రజలారా.. మళ్లీ మోసపోవద్దు

ఎల్‌బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి



నవతెలంగాణ-ఎల్‌బినగర్ :

ఎల్‌బీనగర్ ప్రజలు సుధీర్‌రెడ్డి చేతిలో ఒకసారి మోసపోయారని, మళ్లీ మోసపోవద్దని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి అన్నారు. సోమవారం ఆయన గడ్డిఅన్నారం డివిజన్‌లో కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డితో కలసి పాదయాత్ర చేపట్టి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సామ రంగారెడ్డి మాట్లాడుతూ 2018లో సుధీర్‌రెడ్డిని ప్రతిపక్షం నుంచి గెలిపిస్తే, నియోజకవర్గ ప్రజలను మోసం చేసి అక్రమ ఆస్తులను కాపాడుకోవడానికి అధికార పార్టీలో చేరాడన్నారు. అప్పుడు కేసీఆర్‌ను దొంగ దొంగ అని అన్న సుధీర్‌రెడ్డి ఇప్పుడు అదే కేసీఆర్ బొమ్మ పట్టుకుని ప్రజల వద్దకు వస్తున్నాడన్నారు. 2018లో సుధీర్‌రెడ్డిని గెలిపించి ఓడిపోయిన ఎల్‌బీనగర్ ప్రజలు, ఇప్పుడు అదే సుధీర్‌రెడ్డిని ఓడించాలన్నారు. ఈసారి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని సామ రంగారెడ్డి కోరారు.

ఓడిపోయిన కార్పొరేటర్‌తో కలసి ఎమ్మెల్యే కుట్రలు, కుతంత్రాలు : ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి

ప్రజల ఓట్లతో గెలిచి, ప్రజాతీర్పును అపహాస్యం చేసి అధికార పార్టీలో చేరిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రజా మద్దతుతో కార్పొరేటర్‌గా విజయం సాధించిన తనపై ఓడిపోయిన కార్పొరేటర్‌తో కలసి చేయని కుట్రలు, కుతంత్రాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త, జాతీయ అవార్డు గ్రహీత నాగరత్నం నాయుడు, డివిజన్ బీజేపీ అధ్యక్షులు దాసరి జయప్రకాశ్, మాజీ కౌన్సిలర్ నిర్మల, గౌతమినగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గౌతమినగర్, మధురాపురి, మైత్రి నగర్, శాంతినగర్ కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు మధుసూదన్‌రెడ్డి, చిన్నా, శ్రీకాంత్, అమర్, రాఘవరెడ్డి, అతుల్, అభయ్, బాలరాజు, సత్యనారాయణ, దశరథ్, రాంరెడ్డి, స్వర్ణకార సంఘం నాయకులు అనంతచారి, సూర్యప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను ఓడించండి..



నవతెలంగాణ-మీర్‌పేట్

అవినీతికర బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులను ఓడించాలని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి అందేలా శ్రీరాములు యాదవ్ అన్నారు. మీర్ పేట్ కార్పోరేషన్ గాయత్రీ నగర్ నుండి జిల్లెలగూడ చౌరస్తా వరకు వివిధ కాలనీల్లో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి అందేలా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలో బీజేపీకి రోజురోజుకు ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని తెలిపారు. వివిధ పార్టీల నాయకులు బీజేపీలో చేరుతున్నారని తెలిపారు. నేడు బీఆర్ఎస్ మీర్ పేట్ యూత్ వింగ్ మాజీ జనరల్ సెక్రటరీ బొంతపల్లి ఉదయ్ కుమార్ సహా పలువురు యువకులు కాషాయం కండువాలు కప్పుకున్నారు. కుటుంబ పాలనకు కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఓడించాలనే ఉద్దేశ్యంతో బీజేపీలో చేరుతున్నారని పేర్కొన్నారు. చేవెళ్ల నుండి వలస వచ్చిన నాయకులను తిరిగి చేవెళ్లకె పంపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్థానిక నాయకుడిగా అందరికి అందుబాటులో ఉండి పనిచేస్తానని తెలిపారు. అందుకే బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీఅధ్యక్షుడు పెండ్యాల నర్సింహా, ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్, గాజుల మధు సహా బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
మంగళవారం | నవంబర్ 14, 2023 | www.navatelangana.com

ఆలయంలో అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-సంతోష్ నగర్



భక్తులందరూ భక్తిశ్రద్ధలతో పూజించాలని చైర్మన్ శ్రీరామ కోటయ్య అన్నారు. సోమవారం ఆర్యవైశ్య సంఘం లాల్ దర్వాజ గౌలిపురవారు ప్రతి నెల నిర్వహించే అమావాస్య అన్న ప్రసాద కార్యక్రమంలో భాగంగా దీపావళి అమావాస్య పురస్కరించుకొని గౌలిపుర బతుకమ్మ బావి వద్ద గల లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో పరమ శివునికి విశేష పూజలు రుద్రాభిషేకం అనంతరం అన్ని ధానాలలో కెల్ల అన్నదానం ముఖ్యం అందులో అమావాస్య రోజు శివునికి చాలా ప్రీతికరమైన రోజు ఇలాంటి పుణ్యకర్యం గత 31 నెలలుగా దాతల సహకారంతో నిర్విఘ్నంగా నిర్వహిస్తున్నామన్నారు. ఛత్రీనాక పాత పోలీస్ స్టేషన్ వద్ద అన్న ప్రసాదం నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ శ్రీరాం కోటయ్య, గుప్త సలహాదారులు చీల రాములు, గుప్త అధ్యక్షులు శ్రీధర మల్లికార్జున్, గుప్త ప్రధాన కార్యదర్శి ఆర్గనైజంగ్ సెక్రటరీ ఇరుకుల్ల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెడితే బీజేపీని సమాధి చేస్తాం'

మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ వి.ఎల్.రాజు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశ పెడితే బీజేపీ పార్టీని ఎన్నికల్లో సమాధి చేస్తామని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ వి.ఎల్.రాజు ఆరోపించారు. సోమవారం హిమాయత్ నగర్ లోని పరివర్తన లా ఛాంబర్స్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలకు భిన్నంగా మనువాద దోపిడీ శక్తులైన ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్సీల విభజన వర్గీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.వర్గీకరణ బిల్లు పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన దానికి మద్దతూ ఇచ్చే రాజకీయ పార్టీలను సమాధి చేస్తామని హెచ్చరించారు.మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమాలు అవాస్తవ పునాదులతో కూడినవని విమర్శించారు. తెలంగాణలో మాదిగలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారని, విద్య, ఉపాధి, ఉద్యోగం, రాజకీయ, వ్యాపార, ఆర్థిక రంగాల్లో ముందు వరసలో ఉన్నారన్నారు.ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్లు మాదిగ జాతి అనుభవించారని, నిజానికి మాల ఉపకులాలు అన్ని రంగాల్లో వెనుకబడే ఉన్నాయని, వారికి పూర్తి అన్యాయం జరిగిందన్నారు.అంబేద్కర్ అంటరాని జాతులన్నీ ఐక్యతతో ఉండాలన్న పిలుపు మేరకు ఎస్సీ కులాలు విచ్ఛిన్నం కారాదని, వర్గీకరణకు వ్యతిరేకంగా గళం వినిపించాలని సూచించారు.దళిత జాతి రాజకీయ అధికారంలోకి రాకుండా పూర్తిగా బానిసలుగా మార్చివేసి మనువాద దోపిడీ కులాలు చేసిన కుట్రలతోనే ఎస్సీ వర్గీకరణ వాదాన్ని పుట్టించి పెంచి పోషించారని విమర్శించారు.ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మాదిగ ఓటు బ్యాంకును రాబట్టుట కోసం బీజేపీ పార్టీ, ప్రధాని నరేంద్ర మోడీ చేత వర్గీకరణ చేయిస్తామని ప్రకటించారని తెలిపారు.రాజ్యాంగ స్ఫూర్తి తెలియని మూర్ఖుడు నరేంద్ర మోడీ అయినందునే ఎస్సీల భవిష్యత్తుతో రాజకీయ క్రీడలు ఆడుతున్నారని విమర్శించారు.ప్రధాని ప్రకటన అత్యంత సిగ్గుచేటని దళితుల విభజనకు పూనుకోవడం అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడవటమేనని విమర్శించారు. బీజేపీకి వ్యతిరేకంగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేయాలని, వర్గీకరణకు మద్దతు ఇచ్చే కాంగ్రెస్, బీఆర్ఎస్ వంటి రాజకీయ పార్టీల భరతం పడతామని ఆయన హెచ్చరించారు.

కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే పేద ప్రజలకు మేలు



నవతెలంగాణ-బడంగ్ పేట్

కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే పేద ప్రజలకు మేలు జరిగిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవ్వారు మల్లారెడ్డి అన్నారు. సోమవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్ గూడలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చన గారి లక్ష్మారెడ్డికి మద్దతుగా మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారని మండి పడ్డారు. సీఎం కేసీఆర్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనట్లు తెలిపారు. కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వేస్తే అరు గ్యారంటీలను అమలు చేసా_తమన్నారు. ప్రజల నుండి అనూహ్య స్పందన...మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 3వ డివిజన్ లో ఎన్ జే అర్ కాలనీ,అర్ ఎం అర్ కాలనీ లలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయబోయే ఆరు గ్యారంటీలను ప్రజలకు అందించటం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ చంపాపేట్ డివిజన్ పోలింగ్ బూత్ కమిటీ సమావేశం



నవతెలంగాణ - హస్తినాపురం

రాష్ట్రం లో శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గంలోని చంపాపేట్ డివిజన్ పరిధిలోనీ కర్మన్ ఘాట్ లో బిజెపి నాయకులు స్థానిక నాయకులతో కలిసి బూత్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎల్బీనగర్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డి హాజరయ్యి స్థానిక సమస్యల పట్ల ప్రసంగించారు.ఈ ఎన్నికలలో అవినీతి బి.ఆర్.ఎస్ ప్రభుత్వానికే తగిన గుణపాఠం చెప్పాలని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు సూచించారు.ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధి కేవలం బి.జే. పి తోనే సాధ్యమని తనను ఎమ్మెల్యే గా గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ఎన్నికలలో గెలవాలంటే బూత్ కమిటీల పనితీరు మెరుగుగా ఉండాలని, శాసనసభ ఎన్నికల్లో ఎల్బీనగర్ నియోజకవర్గం గడ్డపై బిజెపి గెలుస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. వారితో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నెపల్లి శ్రీనివాస్ రెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి,లతో పాటు పలువురు నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల మద్దతు కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ కే



నవతెలంగాణ -ఎల్బినగర్ :

ఆర్ టి సి కార్మికుల సంఘ నాయకులతో ఎల్బినగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్‌ను కలిసి తమ మద్దతు తెలిపారు. ఆర్‌టిసి కార్మికులు ఒక వినతి పత్రం అందజేశారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆర్టీసీ సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధు యాష్కీ కే తమ మద్దతు అంటూ ఏకగ్రీవంగా తీర్మానం చేసారు.

ప్రజలకు ఎమ్మెల్యే అభ్యర్థి దీపావళి శుభాకాంక్షలు

నవతెలంగాణ సంతోష్ నాగర్



బీఆర్ఎస్ యాకుత్ పురా అభ్యర్థి సామ సుందర్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని మాజీ సామ స్వప్న సుందర్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో యకుత్ పురా నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా నాయకులు కలిసి శాలువతో ఘనంగా సత్కరిస్తూ పండుగ సందర్భంగా మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో సంతోష్ నగర్ డివిజన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, నర్సింగ్ రావు, ఉపాధ్యక్షులు ఆమంచ లక్ష్మయ్య అనిత గౌడ్ కార్యకర్తలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఆర్కే పురంలో ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-చైతన్యపురి

ఆర్కేపురం డివిజన్ వాసవి కాలనీలోని వాసవి ఆధ్యాత్మిక కేంద్రంలో మహేశ్వరం నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచెన్న గారి లక్ష్మారెడ్డి మద్దతుగా డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనంను ఈనెల 15న నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు .ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధికార ప్రతినిధి కల్వ సుజాత, మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ అభ్యర్థి కిచ్చేన్నగారి లక్ష్మా రెడ్డి, ఆర్కే పురం డివిజన్ మాజీ కార్పొరేటర్ దేప సురేఖ భాస్కర్ రెడ్డిలు హాజరవుతున్నట్లు తెలిపారు.



ఆరు గ్యారెంటీలు కాదు..

6 నెలలకో సీఎం

- కరెంట్ కావాలా.. కాంగ్రెస్ కావాలా..?
- పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలతో కుల్కచర్లకే మొదటగా సాగునీరు
- మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నవతెలంగాణ-కుల్కచర్ల

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వారు ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు ఏమో కానీ ఆరు నెలలకు ఓ సీఎం మాత్రం తప్పకుండా మారతారని మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. 'కరెంట్ కావాలో.. కాంగ్రెస్ కావాలో..' ప్రజలు తేల్చుకోవాలన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మహేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో కుల్కచర్ల మండలకేంద్రంలో నిర్వహించిన రోడ్ షోలో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. 'నేను మిమ్మల్ని ఒకటే కోరుతున్నా.. ఎన్నికలు వచ్చాయంటే ఆగం కావొద్దు.. నిదానంగా మంచి చెడు ఆలోచించాలి' అని ప్రజలను కోరారు. కేసీఆర్ ఒక్కడిని ఎదుర్కోవటానికి ఢిల్లీ నుంచి గెస్టులు దిగుతున్నారని, వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. హనుమంతుని గుడి లేని ఊరూ లేదు.. కేసీఆర్ ప్రభుత్వ పథకాలు అందని ఇల్లు లేదని తెలిపారు. గిరిజనుల రిజర్వేషన్లు 10 శాతానికి పెంచామని, తండాలను పంచాయతీలు చేశామని, పోడు భూములకు పట్టాలు ఇచ్చామని చెప్పారు. ప్రతి తండాలో సేవాలాల్ భవనం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా ముందుగా కుల్కచర్ల మండలానికే సాగునీరు వస్తుందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే మరో 4 కొత్త పథకాలు తీసుకువస్తామన్నారు. రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు కేసీఆర్ బీమా పథకం అమలు చేస్తామని, గ్రామాల్లో మహిళల సౌకర్యం కోసం మహిళా భవనాలను నిర్మిస్తామని తెలిపారు. గండ్వీడ్, మహమ్మదాబాద్ మండలాలను తిరిగి వికారాబాద్ జిల్లాలో కలుపుతామన్నారు. ఎమ్మెల్యే మహేష్ రెడ్డిని మరో మారు భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాలను అభివృద్ధి చేశామని, మరోసారి ఆశీర్వదించండి, మరింత అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో మంత్రి మహేందర్ రెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కాసాని వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

కరెంటోళ్ల సమస్యలు

మ్యానిఫెస్టోలో చేర్చండి

- కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీకి టీఎస్‌యూఈఈయూ వినతి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కాంగ్రెస్‌పార్టీ మ్యానిఫెస్టోలో కరెంటోళ్ల సమస్యల పరిష్కారానికి స్పష్టమైన హామీ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (టీఎస్‌యూఈఈయూ) కోరింది. ఈ మేరకు సోమవారం యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే ఈశ్వరరావు, వీ గోవర్ధన్, కంపెనీ కార్యదర్శి కే సత్యం, ప్రసాద్‌రాజు తదితరులు గాంధీభవన్‌లో కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీ సభ్యులు, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు టీ కుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర విద్యుత్ సంస్థల్లో దాదాపు 23వేల మంది ఆర్టిజన్లు పనిచేస్తున్నారనీ, వారందరినీ పర్మినెంట్ చేసినట్టు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించి, మోసం చేసిందని తెలిపారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఆర్టిజన్లను రెగ్యులరైజ్ చేస్తామనే హామీని ఇవ్వాలని యూనియన్ ప్రతినిధులు కోరారు. అలాగే విద్యుత్ పంపిణీ సంస్థల్లో (డిస్కంలు) దాదాపు 1,600 మంది అన్‌మేన్డ్ కార్మికులు పనిచేస్తున్నారనీ, వారిని ఆర్టిజన్లుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ప్రయివేటు బిల్‌కలెక్టర్లు, మీటర్ రీడర్లుగా దాదాపు 3,500 మంది పనిచేస్తున్నారనీ, వీరికి కనీస వేతనాలు ఇప్పించాలని కోరారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలనీ, అర్హులైన వారందరికీ పదోన్నతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పెరుగుతున్న సర్వీసులకు అనుగుణంగా రిక్రూట్‌మెంట్లు చేస్తామనే హామీని కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చేర్చాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మురళి, సురేష్, మల్లేష్, మోహన్, వెంకటేశ్వర్లు, మున్నాలాల్ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు సమస్యకు

శాశ్వత పరిష్కారం చూపుతాం

మల్లారెడ్డి ఓటమి భయంతోనే జేఏసీ ప్రతినిధులతో మంత్రి కేటీఆర్ సమావేశం



- ఆరు గ్యారెంటీలు పక్కా అమలు చేస్తాం
- బీఆర్ఎస్ ఏ ఒక్క హామీ అమలు చేయలేదు
- మన భవిష్యత్ ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యం : టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్/కొడంగల్

నాలుగేండ్ల నుంచి బోడుప్పల్ కార్పోరేషన్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న వక్ఫ్ సమస్యకు పరిష్కారం చూపడంలో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు స్థానిక ఎమ్మెల్యే, మంత్రి మల్లారెడ్డి విఫలమయ్యారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే శాశ్వత పరిష్కారం చూపుతామని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను పక్కా అమలు చేస్తామని, టీఆర్ఎస్‌ల మడతతిప్పబోమని స్పష్టంచేశారు. బోడుప్పల్ కార్పోరేషన్‌లో వక్ఫ్ సమస్యపై జేఏసీ ప్రతినిధులు.. కాంగ్రెస్ మేడ్చల్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌తో కలిసి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో సోమవారం కలిశారు.

ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నాలుగేండ్ల నుంచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఏనాడూ సమస్యపై స్పందించని మంత్రులు కేటీఆర్, మల్లారెడ్డి.. ఎన్నికలున్నాయి కాబట్టే హడావుడిగా జేఏసీ ప్రతినిధులను పిలిపించుకొని సమావేశం ఏర్పాటు చేసి, వక్ఫ్ సమస్యపై మభ్యపెట్టే పనికి సిద్ధమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వక్ఫ్ బోర్డు భూ సమస్యకు పరిష్కారం చూపాలంటూ గతంలో ఆమరణ దీక్షకు దిగితే స్పందించని మల్లారెడ్డి నేడు ఎన్నికల్లో ఓటమి భయంతోనే ఈ చర్చలు జరిపారన్నారు. బీఆర్ఎస్ బూటకపు మాటలను ప్రజలు నమ్మొద్దని సూచించారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వక్ఫ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. రేవంత్ రెడ్డిని కలిసిన వారిలో కాంగ్రెస్ బోడుప్పల్ అధ్యక్షులు, కార్పోరేటర్ పోగుల నరసింహా రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త కిషోర్ గౌడ్, వక్ఫ్ బోర్డు భూముల బాధితుల జేఏసీ చైర్మెన్ శ్రీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆరు గ్యారెంటీలు పక్కా అమలు చేస్తాం

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తామని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమని చెప్పారు. సోమవారం వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీనీ అమలు చేయలేదన్నారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, ఇంటికొక ఉద్యోగం ఇస్తానని మోసం చేసిందన్నారు. ఈ ప్రాంతానికి కృష్ణా జలాలతోపాటు కొడంగల్ మండలంలో సిమెంట్ ఫ్యాక్టరీ, రైల్వే లైన్ తీసుకువస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని తెలిపారు. నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు తీసుకువస్తే కేసీఆర్ దాన్ని మట్టిలో కలిపారన్నారు. పదేండ్లుగా సీఎం కేసీఆర్ ఈ ప్రాంతాన్ని వెనుకబాటుకు గురిచేశారన్నారు. సీఎం కేసీఆర్ రైతుబంధు ద్వారా రైతులకు పదివేల రూపాయలు ఇచ్చినా ఎరువుల ధరలు, విత్తన ధరలు పెరిగాయని, తాము అధికారంలోకి రాగానే రైతులకు రూ.15వేలు ఇస్తామన్నారు. కౌలు రైతులకు కూడా అమలుచేస్తామని చెప్పారు. గతంలో దౌల్తాబాద్ చెరువు కట్ట అలుగు పారితే ఆస్పత్రికి పోవాలన్న ఇబ్బందిగా ఉండేదని, బ్రిడ్జి నిర్మాణం చేసింది తనేనని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే వచ్చిన తర్వాత కొడంగల్‌లో ఇసుక దందాలు పెరిగాయని ఆరోపించారు. కాంట్రాక్టర్లతో కమీషన్ తీసుకుంటున్నాడని, అమాయకులను పోలీస్‌స్టేషన్‌లో ఇబ్బందులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు మేలు జరగాలంటే చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకట్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు బోడి వెంకట్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు వీరన్న, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్, వెంకట్ రాములు, సత్యపాల్, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ, బీఆర్ఎస్ మధ్య ఘర్షణ

పోలీసు స్టేషన్ ఎదుట ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బైటాయింపు

- రెండు పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు పలువురిపై కేసులు



నవతెలంగాణ-కాగజ్‌నగర్

కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూరు (టి) నియోజకవర్గంలో ఆదివారం రాత్రి బహుజన సమాజ్ పార్టీ, భారత రాష్ట్ర సమితి నాయకుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ సంఘటనలో ఈ రెండు పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. నియోజకవర్గంలోని కాగజ్‌నగర్ పట్టణంలో ఆదివారం రాత్రి ఏడు గంటల సమయంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతుండగా, బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రచార వాహనం సమీపంలోనే నిలిపి పెద్ద శబ్దంతో ప్రచారం చేపడుతుండటంతో ప్రవీణ్‌కుమార్ ఆ వాహనాన్ని అక్కడి నుంచి వెళ్లిపోవాలని, లేదా శబ్దం తక్కువ చేయాలని విజ్ఞప్తి చేశారు. అయినా వాహనం తీయకపోవడం, శబ్దం తక్కువ చేయకపోవడంతో అక్కడే ఉన్న బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు వాహనం వద్దకు వెళ్లగా వాహనం వద్ద ఉన్న బీఆర్ఎస్ నాయకులకు, వీరికి మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. దాంతో పోలీసులు జోక్యం చేసుకున్నారు. తమ ప్రచారాన్ని బీఆర్ఎస్ నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేసినా పోలీసులు చోద్యం చూస్తుండడాన్ని నిరసిస్తూ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మధ్యలోనే సమావేశం ఆపి పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి బైటాయించారు. తక్షణమే వారిపై చర్య తీసుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపడతామని హెచ్చరించారు. దాంతో పోలీసులు బీఎస్పీ నాయకులు సయ్యద్ ఫయీమ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్పతో పాటు ఆ పార్టీ నాయకులు కోనేరు ఫణి, కోనేరు వాసు, లలిత్, అన్షుమన్, అలీంలపై కేసు నమోదు చేశారు. అదేవిధంగా బీఎస్పీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో పాటు పలువురు తనను చంంపుతానని బెదిరింపులకు పాల్పడుతూ తన వద్ద ఉన్న రూ. 25 వేలను లాక్కున్నారని బీఆర్ఎస్ ప్రచార వాహనం డ్రైవర్ అలీం ఇచ్చిన ఫిర్యాదు మేరకు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో పాటు ఆయన కుమారుడు ఆర్ఎస్ పునీత్, నాయకులు ఎండీ షబ్బీర్, షేక్‌చాంద్, పి తిరుపతి, ముతాఫిజ్, అర్షద్‌హుస్సేన్, యూసమాన్, తన్నీరు పోచం, దుర్గం ప్రవీణ్, ఓమాన్, సల్మాన్, మజీద్, నజీద్‌లపై కేసు నమోదు చేసినట్టు టౌన్ సీఐ బి స్వామి తెలిపారు.

ఓవైసీ శర్వాణి కింద కాకీ నిక్కర్ : రేవంత్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అసదుద్దీన్ ఓవైసీ శర్వాణి కింద పైజామా లేదనీ, కాకీ నిక్కర్ ఉందనీ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి విమర్శించారు. ముస్లీంల హక్కుల కోసం పోరాడాలని అసద్ తండ్రి అతన్ని బారిష్టర్ చదివిస్తే, అతను మాత్రం ముస్లీంలను ఇబ్బందిపెట్టే బీజేపీకి మద్దతుగా నిలిచారని తెలిపారు. సీఎం కేసీఆర్, పీఎం మోడీ లాంటి దొంగలను కాపాడేందు కు అబద్దాలాడుతున్న ఓవైసీ, రాజాసింగ్‌పై ఎందుకు పోటీ చేయడం లేదు..? అని ప్రశ్నించారు. కర్ణాటక ఎన్నికల సమయంలో మోడీ, అమిత్ షాల సన్నిహితం తునికి ఓవైసీ తన ఇంట్లో పార్టీ ఇచ్చారని ఆరోపిం చారు. దీనిపై భాగ్యలక్ష్మి దేవాలయమైనా? మక్కా మసీదు లోనైనా సరే తాను ప్రమాణం చేసేందుకు సిద్ధమనీ, ఓవైసీ సవాల్‌కు సిద్ధమా? అని ప్రశ్నించారు.

బీఆర్ఎస్ ప్రచారాన్ని అడ్డగించిన గ్రామస్తులు

- పథకాలపై నిలదీత



నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామానికి ప్రచారం నిమిత్తం వచ్చిన బీఆర్ఎస్ నాయకులను సోమవారం గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో గ్రామంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రచార రథం గ్రామానికి చేరగానే మాజీ సర్పంచ్ ఎల్లంకి గీత భర్త వెంకట్‌రెడ్డి, కొందరు కలిసి రైతుల రుణమాఫీ కాలేదని నాయకులను నిలదీశారు. బీసీబంధుకు ఇష్టానుసారంగా ఎంపిక చేశారని ఆరోపించారు. కొందరికి మాత్రమే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రశ్నించారు. వారిని మాజీ ఎంపీటీసీ మంజుల భర్త రేకులపల్లి సంతోష్‌రెడ్డి నెట్టేయడంతో గొడవ ప్రారంభమైంది. సమాచారం అందుకున్న రాజగోపాల్‌పేట ఎస్ఐ మోహన్ రెడ్డి పోలీసులతో గ్రామానికి చేరుకున్నారు. ఎవరైనా ఎన్నికల ప్రచారాన్ని అడ్డుకుంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

నాకే సీటివ్వలేదు.. బీసీని సీఎం ఏడ చేస్తరు?

- కార్యకర్తలను వాడుకునే అగ్రవర్ణాల పార్టీ బీజేపీ : తుల ఉమ
- కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



'బీసీ బిడ్డను, మహిళా నేతనైన నాకే సీటివ్వలేదు. టికెట్ ఇచ్చినట్టు ఇచ్చి దొంగదారిన బీ-ఫాం వేరేవారికి ఇచ్చారు. మహిళల విషయంలోనే కాకుండా బీసీపట్ల బీజేపీ వైఖరికి ఇది నిదర్శనం. అలాంటి పార్టీలో బీసీని సీఎం ఏడ చేస్తారు? అది కల మాత్రమే' అని ఉమ్మడి కరీంనగర్ జిల్లా జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ సమక్షంలో తన అనుచరులతో కలిసి ఆమె బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కేటీఆర్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉమ మాట్లాడుతూ..బీజేపీ నేతలు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండరని విమర్శించారు. బీజేపీ అగ్రవర్ణాల పార్టీ అనీ, కింది తరగతుల నాయకులను, కార్యకర్తలను వాడుకుని వదులేస్తుందని ఆరోపించారు. బీఆర్ఎస్‌లో మొదటి నుంచీ అనేక హోదాల్లో పనిచేశాననీ, అక్కడ ఇచ్చిన గౌరవం బీజేపీలో ఇవ్వలేదని చెప్పారు. రెచ్చగొట్టి తమ పబ్బం గడుపుకోవాలని చూస్తే బీజేపీ నేతల మాటల్ని విని కార్యకర్తలు ఆగంకావొద్దని చేతెలెత్తి వేడుకున్నారు. బీఆర్ఎస్‌లో చేరడం సొంతింటికి వచ్చినట్టు ఉందని చెప్పారు. ఇదే ఉత్సాహంతో బీఆర్ఎస్ పార్టీ కోసం పనిచేస్తానని హామీనిచ్చారు. మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ సూచనతోనే ఉమక్కకు ఫోన్‌చేసి పార్టీలోకి ఆహ్వానించానన్నారు. తమ ఆడబిడ్డ తిరిగి గులాబీ గూటికి చేరడం సంతోషకరమన్నారు. ఉమక్కకు గతంలో కంటే సమున్నతమైన హోదా, బాధ్యతలను అప్పగించి గౌరవిస్తామనీ, ఆ బాధ్యతను తానే తీసుకుంటానని భరోసానిచ్చారు. వేములవాడ నియోజకవర్గ అభివృద్ధితో పాటు రాష్ట్రంలోని మహిళా అభ్యున్నతికోసం ఉమక్క సేవలు అవసరమన్నారు. ఆమె రాకను స్వాగతిస్తున్నామని చెప్పారు.

జెడ్ బ్లాక్ అగర్బత్తి బ్రాండ్ అంబాసిడర్‌గా మరోసారి క్రికెటర్ ధోనీ

నవతెలంగాణ-హైదరాబాద్

జెడ్ బ్లాక్ అగర్బత్తి బ్రాండ్ అంబాసిడర్ గా మరోసారి క్రికెటర్ ధోనీని కొనసాగించనున్నట్లు సంస్థ ఓ ప్రకటన లో వెల్లడించింది. మరోసారి ఉత్తేజకరమైన సహకారంతో, ప్రీమియం అగరబత్తి ఉత్పత్తుల యొక్క ప్రఖ్యాత తయారీదారు జెడ్ బ్లాక్ అగర్బత్తి మరియు మాజీ క్రికెట్ దిగ్గజం ధోనీ సామూహిక స్ఫూర్తిని జరుపుకోవడానికి కలిసి వచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న ఐ.సి.సి క్రికెట్ ప్రపంచ కప్ 2023 సందర్భంగా ప్రార్థనలు మరియు వైరల్ ప్రార్థనల శక్తి గా మార్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ వెల్లడించింది. జెడ్ బ్లాక్ ఎల్లప్పుడూ చమత్కారమైన, రాడికల్ మరియు మంచి అనుభూతిని కలిగించే ప్రచారాలను జనాలను ప్రతిధ్వనించేలా చేస్తుందని, తమ ప్రచారం 'ప్రార్థన హెూగీ స్వీకర్' పేరుతో ఆగరబత్తుల అమ్మకాలు భక్తులను అమితంగా ఇష్టపడుతున్నారు అని పేర్కొన్నారు. భారతదేశం అసాధారణమైన ప్రదర్శనతో ప్రపంచ కప్ ముగుస్తున్నందున, జెడ్ బ్లాక్ స్నేహం,ఐక్యత మరియు సామూహిక ప్రార్థనల సారాంశాన్ని సంగ్రహించే హృదయపూర్వక టి.వి.సి ప్రచారాన్ని ప్రారంభించింది. ఉత్కంఠభరితమైన సమూహం గేమ్‌లో గోరు కొరికే క్షణాన్ని పంచుకున్నప్పుడు, కెప్టెన్ కూల్ కష్ట సమయాల్లో వైరల్ ప్రార్థనల స్ఫూర్తి గురించి మాట్లాడాడు.

రాజకీయ నాయకులు అపరిష్కృతమైన సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-హైదరాబాద్

రాజకీయ నాయకులు తమ ప్రచారాలలో ఈ అపరిష్కృతమైన అవసరాన్ని తప్పక పరిష్కరించాలని న్నువు చేంజ్ నాయకులు అంజు అరోరా, దివ్య రాజేశ్వరి వుపద్రస్తా కోరారు. నవంబర్ 30న తెలంగాణ, అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో, నువు చేంజ్ నాయకులు దివ్య రాజేశ్వరి వుపద్రస్తా అంజు అరోరా, దివ్య రాజేశ్వరి వూపద్రస్తా ప్రారంభించిన ఆన్లైన్ పిటిషన్ల పై చర్చ మొదలైంది. అనేక మంది సామాజిక కార్యకర్తల మాదిరిగానే, వారు కూడా అధికారంలో ఉన్న పార్టీతో సంబంధం లేకుండా, ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు తగిన పారిశుద్ధ్య సౌకర్యాల ఆవశ్యకత వంటి కొన్ని కీలక సమస్యలు పరిష్కరించబడ లేదని నమ్ముతున్నారు. ఈసందర్భంగా అంజు అరోరా మాట్లాడుతూ... గత సంవత్సరం, రాజ్యసభలో సమర్పించిన ఒక నివేదిక భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో చూస్తే, తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల్లో అతి తక్కువ మరుగుదొడ్లు ఉన్నాయని వెల్లడించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 30,023 పాఠశాలల్లో, 2,124 పాఠశాలల్లో మరుగుదొడ్లు లేవన్నారు. పారిశుద్ధ్య సౌకర్యాలు లేని పాఠశాలలు అత్యధికంగా ఉన్న రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు.

మహేష్ దత్తాపై సీమా పహ్వా ప్రశంసల జల్లు

నవతెలంగాణ-హైదరాబాద్

అన్ని రెపర్టరీ థియేటర్ కంపెనీలలో పనిచేసిన ప్రముఖ నటి, దర్శకురాలు సీమా పహ్వా 1970లో తన నటనా ప్రయాణాన్ని ప్రారంభించారు. భారతదేశపు మొదటి సోప్ ఒపెరా 'హమ్ లోగ్' (1984)లో కూడా నటించేందుకు థియేటర్ ఆమెను అనుమతించింది. ఆమె ఈ రోజు ప్రముఖ చలనచిత్ర, ఓటిటి, టెలివిజన్ నటి అయినప్పటికీ, థియేటర్తో ఆమె అనుబంధం వీడలేదు. నాటక రచయిత మహేశ్ దత్తాని టెలి 'హస్ముఖ్ సాహబ్ కి వాసియాత్ ' లో నటించింది. ఇప్పుడు ఈ నాటకం ఇప్పుడు కన్నడ, తెలుగులో ప్రసారం కానున్నందుకు ఆమె సంతోషాన్ని వ్యక్తం చేశారు. మహేష్ తో కలిసి పనిచేయడం చాలా అద్భుతంగా ఉందని, అతను కర్ణాటకకు చెందినవాడు అయినప్పటికీ, అతని కథలు ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులను ఆదరించాయని తెలిపారు. అతని నాటకాలలో ఒకటి ఇప్పుడు కన్నడ, తెలుగులోకి అనువదించబడటం సముచితమని అన్నారు. ఇది నవంబర్ 19న ఎయిర్టెల్ థియేటర్, డిష్ టీవీ రంగ్మంచ్ యాక్టివ్, డి2హెచ్ రంగ్ మంచ్ యాక్టివ్ ప్రసారమవుతుంది.

పత్తి ధరను పడగొట్టేశారు...

సీసీఐ కంటే తక్కువగా నిర్ణయించిన వ్యాపారులు

- ఆదిలోనే తగ్గిపోవడంపై అన్నదాతల్లో ఆందోళన
- పది రోజుల్లో 29వేల క్వింటాళ్లే కొనుగోళ్లు
- మార్కెట్ వైపు దృష్టిసారించని అధికారులు



మార్కెట్‌లో పత్తి ధర దిగజారిపోయింది. భారత పత్తి సంస్థ(సీసీఐ) కల్పిస్తున్న మద్దతు ధర కంటే ప్రయివేటు వ్యాపారులు మరింత తగ్గించడంతో అన్నదాతల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. నాణ్యమైన పత్తి ఉండే ఈ సమయంలో పెరగాల్సిన ధర తగ్గిపోవడం కారణంగా మార్కెట్‌కు తీసుకొచ్చేందుకు రైతులు జంకుతున్నారు. తొలిరోజున పట్టువిడుపుల మధ్య మద్దతు ధరకంటే రూ.60మాత్రమే ఎక్కువ చెల్లించేందుకు ముందుకొచ్చిన వ్యాపారులు క్రమంగా తగ్గించడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల సీజన్ కావడంతో అధికారులెవరూ దృష్టిసారించరనే కారణంగా ధర తగ్గిస్తున్నారనే ఆరోపణలున్నాయి. కేంద్రం నిర్దేశించిన మద్దతు ధర తక్కువగా ఉండటంతో మార్కెట్‌లో కనీస గిట్టుబాటు ధరన్నా లభిస్తుందని ఆశపడిన అన్నదాతలకు నిరాశే ఎదురవుతోంది. మార్కెట్ ప్రారంభమై పది రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు 29వేల క్వింటాళ్లు మాత్రమే పత్తి కొనుగోళ్లు జరగడం గమనార్హం. దీపావళి పండుగ తర్వాత ధర పెరిగే అవకాశం ఉందని, అప్పుడే కొనుగోళ్లు సైతం ఊపందుకుంటాయని అధికారులు చెబుతున్నారు.


నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఆదిలాబాద్ పత్తి మార్కెట్‌లో అన్నదాతలకు గోస తప్పడం లేదు. పండించిన పంటకు మార్కెట్‌లో గిట్టుబాటు ధర లభించకపోవడంతో లబోదిబోమంటున్నారు. క్వింటాల్ పత్తికి ప్రభుత్వ మద్దతు ధర రూ.7020 ఉండగా.. తొలి రోజున మార్కెట్‌లో రూ.7080గా నిర్ణయించారు. మద్దతు ధర కంటే రూ.60మాత్రమే అధికంగా పెంచారు. సరైన ధర లేకపోవడంతో రైతులు మార్కెట్‌కు పత్తిని తీసుకొచ్చేందుకు వెనకాడుతున్నారు. మరికొన్ని రోజుల్లో ధర పెరుగుతుందని అప్పుడు పత్తిని తీసుకురావచ్చని రైతులు భావించారు. కానీ ధర అనూహ్యంగా దిగజారిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కిందటేడాది మద్దతు ధర కంటే రూ. 10మాత్రమే అధికంగా నిర్ణయించిన వ్యాపారులు, ఈ ఏడాది పెంచడం మరిచిపోయి మరింత తగ్గించారు. ప్రస్తుతం క్వింటాల్‌కు రూ.6910 మాత్రమే చెల్లించేందుకు ముందుకొచ్చారు. సీసీఐ నిర్ణయించిన రూ.7020కంటే ప్రయివేటులో మరింత తక్కువగా ఉండటంతో పత్తిని విక్రయించేందుకు రైతులు ముందుకురావడం లేదని తెలుస్తోంది. ఇంట్లో క్వింటాళ్ల కొద్దీ పత్తిని నిల్వ ఉంచి గిట్టుబాటు ధర కోసం ఎదురుచూస్తున్నారు.

అదును చూసి తగ్గించేశారు..?

ప్రస్తుతం ఎన్నికల వాతావరణం రసకందాయంలో ఉంది. మరో 20రోజుల్లో పోలింగ్ జరగడంతో అందరూ ఇదే పనిలో నిమగ్నమయ్యారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రతిపక్ష పార్టీలు, రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజల దృష్టి ఎన్నికలపైనే కేంద్రీకృతమైంది. ప్రతి ఏటా ఈ సీజన్‌లో ఆయా వర్గాలన్నీ పత్తి ధరపైనే దృష్టిపెట్టేవి. కానీ ఈ ఏడాది మార్కెట్ ప్రారంభమైన సమయంలోనే అసెంబ్లీ ఎన్నికలు రావడంతో పత్తి మార్కెట్ వైపు ఎవరూ చూడటం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇదే అదనుగా భావిస్తున్న వ్యాపారులు పత్తి ధరను అమాంతం దించేస్తున్నారనే విమర్శలున్నాయి. రెండ్రోజుల కిందట క్వింటాల్‌కు రూ.6870గా నిర్ణయించగా.. తాజాగా రూ.40పెంచి శనివారం రూ.6910గా నిర్ణయించారు. మద్దతు ధర కంటే తక్కువగా ఉండటంతో రైతులు ప్రయివేటు వైపు మొగ్గుచూపడం లేదని తెలుస్తోంది. చాలా మంది రైతులు సీసీఐకే విక్రయిస్తున్నారు. సీసీఐ ఇప్పటి వరకు 1224 క్వింటాళ్లు కొనుగోలు చేసినట్టు అధికారులు చెబుతున్నారు.

పండుగ తర్వాత పెరిగే అవకాశం



మార్కెట్‌లో ప్రస్తుతం పత్తి కొనుగోళ్లు నెమ్మదిగా సాగుతున్నాయి. పండుగ తర్వాత పత్తి ధర పెరిగే అవకాశం ఉంది. దీంతో ఎక్కువ మంది రైతులు మార్కెట్‌కు పత్తిని తీసుకొచ్చేందుకు అవకాశం ఉంటుందని అనుకుంటున్నాం.

శ్రీనివాస్, మార్కెటింగ్ ఏడీ, ఆదిలాబాద్